పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 173 | మంగళవారం 7-4-2026 | పేజీలు 12 | వెల 5/-

# చురుగ్గా జమిలి, పౌరస్మృతి..

**అమలు దిశగా ముందడుగు వేస్తాం**

**బీజేపీ 47వ వార్షికోత్సవంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు**

**వాటిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయని వెల్లడి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : మీడియా టుడే**
బీజేపీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం–ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా చురుగ్గా అడుగులు పడుతున్నాయని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ అంశాలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయని, వాటిలో సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని చెప్పారు. బీజేపీ 47వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆయన సోమవారం వర్చువల్‌గా మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను 1994లోనే బీజేపీ లేవనెత్తిందని ప్రధాని గుర్తుచేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు.. వంటి ఎన్నో అణచివేతలను బీజేపీ కార్యకర్తలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా... దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి బీజేపీ కట్టుబడి ఉందని వివరించారు. "బ్రిటీష్ కాలంనాటి వందలాది నల్ల చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించుకొన్నాం.. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టాం." అని తెలిపారు. ఇటువంటివి ఎన్నో బీజేపీ వల్లనే జరిగాయని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలామంది వాదించారని... కాని రద్దు చేసి చూపించామని అన్నారు. గత ప్రభుత్వాల్లా కాకుండా.. దేశమే ప్రధానంగా బీజేపీ పాలన సాగిస్తోందని ప్రధాని చెప్పారు. బీజేపీ రాకతో దేశ రాజకీయాల్లో మార్పు వచ్చిందని... అధికారమే లక్ష్యంగా ఒకవైపు రాజకీయాలు సాగుతుండగా... సేవే లక్ష్యంగా మరోవైపు తమ రాజకీయాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఒక కుటుంబం కోసమే కాంగ్రెస్ పనిచేస్తోందని ఆయన విమర్శించారు. అందుకు భిన్నంగా బీజేపీలో అందరికీ సమాన గౌరవం, ప్రాధాన్యం లభిస్తుందని పేర్కొన్నారు. పార్టీని కార్యకర్తలు తల్లిగా భావిస్తారని తెలిపారు. అందువల్లే పార్టీ వార్షికోత్సవం వారికి ఒక భావోద్వేగ అంశమన్నారు.

# రాక్షసులను మళ్లీ రానివ్వం

- గత ప్రభుత్వ హయాంలో భార్యాభర్తలూ మాట్లాడుకునే పరిస్థితి ఉండేది కాదు
- ఇప్పుడు ప్రజలంతా స్వేచ్ఛగా బతుకుతున్నారు
- 6 గ్యారెంటీల్లో కొన్ని అమలు.. దశలవారీగా అన్నీ
- తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల నిర్మిస్తాం
- పిప్రి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 మీడియా టుడే**
"ఆనాడు నిజాం ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ బిడ్డలు రాంజీ గోండు, కుమ్రం భీం గడీలను బద్దలు కొట్టారు. అదే గడ్డపై నుంచి చెబుతున్నా.. మళ్లీ గడీల పాలన రానివ్వం. రాక్షసులను మరోసారి పాలించనివ్వబోం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినబూనారు. గత ప్రభుత్వ హయాంలో ఆలుమగలు (భార్యభర్తలు) మాట్లాడుకునే పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. అవి మాట్లాడుకోవడానికే భయపడే రోజులని, కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు పూర్తి స్వేచ్ఛతో బతుకుతున్నారని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో రూ. 1,238 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా పాలన-ప్రగతి బాట బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఆరు గ్యారంటీల్లో కొన్నింటిని అమలు చేస్తున్నామని, దేనికైనా కొంత ఓపిక ఉండాలని, దశలవారీగా పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లు సాధించి మళ్లీ ప్రజా ప్రభుత్వం వస్తుందని భరోసా వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు ఉంటాయని, ప్రతిపక్షాలు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శాశ్వత శత్రువులు కాదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. "చట్టసభలు, బహిరంగ సభల్లో ప్రతిపక్ష నేతలకూ మాట్లాడే అవకాశం మా ప్రభుత్వం కల్పిస్తోంది. మా ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఈ సంస్కృతి ఉండేదా!?" అని ఆయన ప్రశ్నించారు.

**హామీలను నెరవేర్చేందుకే వచ్చాం**
"ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిప్రి గ్రామం నుంచే పీపుల్స్ మార్చ్‌ను ప్రారంభించారు. ప్రజల గుండెను తడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు.

మిగతా 9లో...

# ఒక్క రోజులో ఇరాన్‌ను అంతం చేస్తా



**ఆ దేశాన్ని ఒక్క రాత్రిలో ఆక్రమించుకోగలం.. ఆ పని నేటి రాత్రికే జరగొచ్చు**



**వాషింగ్టన్/ టెహ్రాన్, ఏప్రిల్ 6: మీడియా టుడే**
ఎన్ని డెడ్‌లైన్‌లు విధించినా ఇరాన్ కాల్పుల విరమణకు ఒప్పుకోకపోవటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ దిగిరాకపోతే ఒక్కరాత్రిలో ఆ దేశాన్ని పూర్తిగా ఆక్రమించుకోగలమని, ఒక్క రోజులో పూర్తిగా నాశనం చేయగలమని హెచ్చరించారు. ఆ పని మంగళవారం రాత్రే జరగొచ్చని అన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణకు ఇరాన్ నిరాకరించిన తర్వాత సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించకపోవటం నన్ను నిరాశపర్చింది. ఇక ఆ దేశం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఒక్క రాత్రిలో ఇరాన్ మొత్తాన్ని ఆక్రమించుకోగలం.. నాశనం చేయగలం. ఆ పని రేపు (మంగళవారం) రాత్రికే జరగొచ్చు' అని తెలిపారు. ఇరాన్‌లో తమ వైమానికదళం సైనికుడు చిక్కుకుపోయిన విషయాన్ని తన ప్రభుత్వంలోని ఒక ద్రోహి ఇరాన్‌కు తెలిపాడని, అతడిని అరెస్టు చేసి జైలుకు పంపుతామని ప్రకటించారు. ఇరాన్‌లో కూలిన ఎఫ్-15ఈ విమానం పైలట్ కోసం 21 విమానాలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టగా, ఎయిర్‌మెన్ కోసం ఏకంగా 155 యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, ట్యాంకర్ విమానాలతో గాలింపు నిర్వహించినట్లు తెలిపారు. తమ విమానాలు శత్రువు చేతికి చిక్కకూడదనే రెండింటిని పేల్చివేసినట్లు చెప్పారు.

**మా స్థైర్యాన్ని దెబ్బతీయలేరు**
అమెరికా హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం నేత మొజ్తబా ఖమేనీ తీవ్రంగా స్పందించారు. 'బెదిరింపులు, దాడులు, ఐఆర్‌జీసీ కమాండర్లను చంపటం ద్వారా మా సైనిక బలగాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. మా సైనికులు మరింత పౌరుషంతో పోరాడుతారు. మానవత్వంపై జరుగుతున్న ఈ దాడులకు అమెరికా, దాని మిత్ర దేశాలు తగిన మూల్యం చెల్లించక తప్పదు అని సోమవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కాగా, యుద్ధాన్ని ఆపేందుకు ఈజిప్ట్, తుర్కియే, పాకిస్థాన్ రూపొందించిన రెండు దశల కాల్పుల విరమణ సంధి ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించింది. శాశ్వత శాంతికి హామీ ఇవ్వని ఎలాంటి సంధికి తాము అంగీకరించేది లేదని ఈజిప్టులో ఇరాన్ రాయబారి మొజ్తబా ఫిర్దౌసీ సోమవారం స్పష్టంచేశారు. యుద్ధానికి ముగింపు పలికేందుకు పది షరతులతో కూడిన సంధి ప్రతిపాదనను పాకిస్థాన్ ద్వారా అమెరికాకు చేరవేసినట్లు ఇరాన్ అధికార వార్తా సంస్థ ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ(ఇర్నా) తెలిపింది. తాత్కాలిక కాల్పుల విరమణ శత్రువు బలం పుంజుకునేందుకు అవకాశం ఇస్తుందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ భగే వ్యాఖ్యానించారు.

మిగతా 9లో...

# అమరావతే రాజధాని..

**చట్టబద్ధ రక్షణ ప్రక్రియ సంపూర్ణం**

**చట్టబద్ధ రక్షణ ప్రక్రియ సంపూర్ణం**

**రాష్ట్రపతి ఆమోద ముద్ర..**

**ఆ వెంటనే గెజిట్ నోటిఫికేషన్ జారీ**

**2024 జూన్ 2 నాటి నుంచే 'అమరావతి'**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 మీడియా టుడే**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ సంపూర్ణమైంది. ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లుపై రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా పడింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు–2026 సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌కు చేరింది. సాయంత్రానికే దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. రాత్రి 10 గంటలకల్లా 'గెజిట్ నోటిఫికేషన్' కూడా వెలువడింది. దీంతో 'అమరావతి'కి కేంద్ర స్థాయిలో చట్టబద్ధమైన రక్షణ లభించినట్లయింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర అనంతరం భారత ప్రభుత్వ కార్యదర్శి రాజీవ్ మణి ఈ గెజిట్‌ను విడుదల చేశారు. 2014నాటి రాష్ట్ర పునర్విభజన చట్టంలో... 'పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుంది. ఆ తర్వాత ఏపీకి ఒక కొత్త రాజధాని ఉంటుంది' అని పేర్కొనగా... సవరణ చట్టంలో 'ఏపీకి అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది' అంటూ స్పష్టమైన వివరణ ఇచ్చారు. అలాగే సీఆర్డీయే చట్టం–2014 కింద నోటిఫై చేసిన ప్రాంతమంతా 'అమరావతి' పరిధిలోకి వస్తుందని మరో సవరణ చేశారు. వెరసి... 2024 జూన్ 2 నుంచే రాజధానిగా అమరావతి అమలులోకి వచ్చినట్లయింది. చకచకా అడుగులు..: రాజధాని అమరావతికి చట్టబద్ధమైన రక్షణ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. ఈ ప్రక్రియ మరింత పకడ్బందీగా జరిగేలా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని కేంద్రం సూచించింది. దీంతో... మార్చి 28న శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. 2024 జూన్ 2 నుంచే అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తించేలా చట్ట సవరణ చేయాలంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ మేరకు 2014 చట్టంలోని సెక్షన్ 5లోని సంబంధిత సబ్ సెక్షన్లలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరింది. ఆ వెంటనే కేంద్రమూ కదిలింది. లోక్‌సభలో ఈ నెల 1, రాజ్యసభలో 2వ తేదీన చట్ట సవరణ బిల్లుపై ఆమోద ముద్ర పడింది. దాదాపు 4.30 గంటలపాటు ఉభయసభలలో సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఇది సోమవారం రాష్ట్రపతి భవన్ చేరడం... రాత్రికే గెజిట్ నోటిఫికేషన్ జారీ కావడం విశేషం.

# డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే లక్ష్యం

**బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో రాంచందర్‌రావు**



**హైదరాబాద్, మార్చి6 : మీడియా టుడే**
రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎ?సను రాష్ట్ర ప్రజలు మరచిపోయారని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాంచందర్‌రావు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలే బలగంగా బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిందన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్' నిర్మాణంలో భాగస్వాములు కావాలని పార్టీ కేడర్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఫోన్‌లో రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, పార్టీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు, శాసనమండలిలో పార్టీ ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ పాల్గొన్నారు.

# 9 మంది పోలీసులకు మరణశిక్ష

**చెన్నై, ఏప్రిల్ 6 మీడియా టుడే**
తమ కస్టడీలో ఉన్న తండ్రి, కొడుకులను పోలీసులు అత్యంత పాశవికంగా కొట్టి హత్య చేసిన కేసులో తమిళనాడులోని మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన తొమ్మిది మంది పోలీసు అధికారులకు రెండేసి మరణశిక్షలు విధించింది. అంతేగాక బాధిత కుటుంబసభ్యులకు దోషులైన ఆ పోలీసు అధికారులు 1.40 కోట్ల నష్టపరిహారం కింద చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి జి.ముత్తుకుమరన్ సోమవారం తీర్పు ఇచ్చారు. ఇది అరుదైన కేసుల్లోనే అత్యంత అరుదైన కేసు అని ఈ సందర్భంగా జడ్జి వ్యాఖ్యానించారు.
శాంతిభద్రతలను రక్షించాల్సిన పోలీసులే చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఏవిధమైన నేరచరిత్ర లేని తండ్రీ కొడుకులు జయరాజ్ (58), బెనిక్స్ (31)లను పోలీసులు కస్టడీలో దారుణంగా కొట్టారని చెప్పారు.

# త్వరలో ఐఏఎస్‌ల బదిలీలు..!

**10 నుంచి 12 మందితో జాబితా సిద్ధం!**

**కొందరికి ఎఫ్ఏసీ, హోదాకు తగ్గ పోస్టింగుల్లో సర్దుబాట్లు**

**మరికొందరికి స్థాన చలనం**




**హైదరాబాద్, ఏప్రిల్ 6 మీడియా టుడే**
రాష్ట్రంలో త్వరలో మరోసారి ఐఏఎస్‌ల బదిలీలు జరగనున్నాయి. ఈ మేరకు 10–12 మందితో జాబితా సిద్ధమవుతున్నట్టు తెలిసింది. వాస్తవానికి ఇటీవలనే ప్రభుత్వం ఐఏఎస్‌లను బదిలీ చేసింది. అయితే అందులో కొందరికి పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ), మరికొందరికి హోదాకు తగ్గ పోస్టింగ్‌లు రాలేదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాగే ఇంకొంత మంది పనితీరు విషయంలో ప్రభుత్వం అసహనంగా ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే హోదాకు తగ్గ పోస్టింగ్‌లు, ఒకటి, రెండు పోస్టింగ్‌ల్లో ఉన్న అధికారులకు ఒకే పోస్టింగ్ ఇవ్వడంతో పాటు పనితీరు బాగోలేని అధికారులకు స్థాన చలనం కలిగించనున్నట్టు తెలిసింది. ఎవరు ఏ విభాగం నుంచి, ఏ శాఖ నుంచి రిలీవ్ అవుతారోననే అంశంపై సచివాలయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ఓ శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదాలో ఉన్న ఐఏఎస్ అధికారి త్వరలో కేంద్ర సర్వీసులకు వెళ్లనున్నట్టు తెలిసింది. రాష్ట్ర సర్వీసులోకి రాకముందు ఆయన కేంద్రంలోనే ఉన్నారు. అయితే ఇటీవల ప్రభుత్వం ఆయన్ను కీలక శాఖ నుంచి తప్పించి, వేరే శాఖకు బదిలీ చేయడం, అదే సమయంలో కేంద్రంలోనూ ఆయనకు సెక్రటరీ హోదా గుర్తింపు రావడంతో కేంద్ర సర్వీసులకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతినివ్వగానే ఆయన కేంద్ర సర్వీసులోకి వెళ్తారని, నీతిఆయోగ్‌కు వెళ్తారని సమాచారం.

# ముటాపురంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి పిఏ దయాకర్ రెడ్డి





**నేలకొండపల్లి ఏప్రిల్ 6 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని మోటాపురం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏ తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రైతుల కోరిక మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న కు మద్దతు ధర లభిస్తుందని దళారులకు అమ్మితే రైతులు నష్టపోతారని ఆయన అన్నారు.ఇప్పుడున్నది రైతు ప్రభుత్వం అని ఇప్పటికే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయనచెప్పార .ఈకార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, నేలకొండపల్లి ఏఎంసిచైర్మన్.సీతారాములు,కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,నెల్లూరి భద్రయ్య, రాజేశ్వరపురం గ్రామపం చాయతీ మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిమామిడి వెంకన్న,వేగినాటి లక్ష్మీనరసయ్య,నంబూరు రామారావు, సి డీసీ డైరెక్టర్ గుడిమళ్ల మధు,బొలినేని వెంకటేశ్వర్లు,మంకెన వెంకటేశ్వరరావు, మస్తాన్, సర్పంచ్ లు ఏలూరి రామారావు, కట్టెకొల నాగార్జున,బట్టపోతుల నాగమణి ,సీపీఐ నాయకులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన విజ్ డమ్ స్కూల్ విద్యార్థి



**రాయికల్ :మీడియా టుడే:మార్చి06:**

పట్టణంలోని విజ్ డమ్ హై స్కూల్ కి చెందిన పడకంటి ఓంకార్ (గా/శీ గోవర్ధన్ ) అనే విద్యార్థి జనవరి 18 తేదీన జరిగిన ప్రవేశ పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మార్చి 5 న వెలువడిన మొదటి రౌండు ఫలితాలలోనే ఆలిండియా సైనిక్ ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ర్యాంక్ సాధించి సైనా ఇంటర్నేషనల్ సైనిక్ స్కూల్ మధ్యప్రదేశ్ లో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మొదటి రౌండ్ లోనే సీటు సాధించిన ఓంకార్ ను సన్మానించి మాట్లాడారు.నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసించిన విద్యార్థి సైనిక్ స్కూల్ సీట్ సాధించడం గర్వకారణం అని, సైనిక్ స్కూల్స్ అంటే భారతదేశంలో రక్షణ దళాలలో చేరాలని ఆశించే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యాసంస్థలు, ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే విధంగా శిక్షణ ఇస్తారు. ఇక్కడ చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఎన్ డి ఏ ద్వారా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో చేరేందుకు మంచి అవకాశాలను పొందుతారు, అందువల్ల ఈ పాఠశాలలు దేశ సేవకు విద్యార్థి దశ నుంచి సిద్ధం చేసే ముఖ్యమైన సంస్థలుగా గుర్తింపు పొందాయని, వాటిలో మా పాఠశాలకు చెందిన విద్యార్థి చేరడం అభినందనీయం అని అన్నారు. ఓంకార్ ను డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# శ్రీరామ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో లారీ ఓనర్లకు, డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య శిబిరం

**కోదాడ, ఏప్రిల్ 06 (మీడియా టుడే)–:**

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ 50 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని, తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ రవాణా వాహన రంగంలో ఉన్న లారీ యాజమాన్యాలు, డ్రైవర్ల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. సోమవారం కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో నిర్వహించిన శ్రీ 'ఆరంభం వెహికల్ లోన్స్'(ఢిల్లీ నుండి దిండిగల్) కార్యక్రమంలో భాగంగా భారీ ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో లారీ డ్రైవర్లు, యాజమాన్యాలు హాజరై సేవలు పొందారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులు, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ అందిస్తున్న వివిధ రుణ పథకాలు, బీమా సదుపాయాలు,సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డ్రైవర్లకు అవసరమైన సలహాలు అందిస్తూ, సంస్థ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ హమ్‌జా హలీ, జోనల్ బిజినెస్ హెడ్ మహిపాల్ రెడ్డి, స్టేట్ హెడ్ ప్రదీప్, రీజనల్ మేనేజర్ రామారావు, బ్రాంచ్ మేనేజర్లు శ్రీనివాస్, శ్రవణ్, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన ఔషధ పరిశోధనలో సమగ్ర శిక్షణ

## గీతంలో ప్రారంభమైన నాలుగు రోజుల ఫార్మాఎక్స్ ప్లోర్-2026

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 6 :**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు బి.ఫార్మ్ చివరి ఏడాది విద్యార్థుల కోసం 'ఫార్మాఎక్స్ ప్లోర్–2026: అధునాతన ఔషధ పరిశోధన అంతరంగం' అనే నాలుగు రోజుల ప్రయోగశాల సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అత్యాధునిక పరిశోధనా సదుపాయాలు, వర్ధమాన ఔషధ అభివృద్ధి సాంకేతికతలను ఔత్సాహిక ఫార్మసిస్టులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక విశిష్ట వేదికను కల్పించింది. ఇందులో పాల్గొంటున్నవారు అధ్యాపకులు, పరిశోధకులతో చురుకుగా సంభాషిస్తూ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో విస్తృతంగా ఉపయోగించే ఆధునిక పరికరాలు, వినూత్న పరిశోధన సాధనాలతో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతున్నారు. సమగ్ర అభ్యాస అనుభవంలో భాగంగా, విద్యార్థులను మార్గదర్శక ప్రయోగశాల పర్యటలకు తీసుకెళ్లి, అత్యాధునిక విశ్లేషణాత్మక పరికరాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తున్నారు. మోల్ సాఫ్ట్ సాధనాలను ఉపయోగించి కంప్యూటేషనల్ డ్రగ్ డిజైన్ పై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. అలాగే అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలలో త్రీడీ ప్రింటింగ్ అనువర్తనంపై ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్న కీలక సాంకేతికతలలో హై–ఫెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (హెచ్పీఎల్సీ), ప్రిపరేటివ్ హెచ్పీఎల్సీ, హై–ప్రెజర్ హోమోజనైజర్స్ (హెచ్.పీ.హెచ్), రియోమీటర్ల వంటి అధునాతన ఫార్ములేషన్ అభివృద్ధి పరికరాలతో పాటు, ఇతర అత్యాధునిక ఔషధ విశ్లేషణ పరికరాలున్నాయి. ఈ కార్యక్రమం అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు, ఫార్ములేషన్ అభివృద్ధి, ఔషధ ఉత్పత్తులు ప్రయోగశాల స్థాయి పరిశోధన నుంచి పారిశ్రామిక తయారీకి మారే కీలక పరివర్తనపై లోతైన అవగాహనను కల్పిస్తోంది. ఔషధ ఉత్పత్తుల భద్రత, సమర్థతను నిర్ధారించడంలో కీలకమైన అంశాలైన ప్రక్రియ ఆప్టిమైజేషన్, నాణ్యత హామీ, నియంత్రణ నిబంధనలు అమలుపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ పర్యవేక్షణలో, అధ్యాపక బృంద సహకారంతో డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ పూజా మిట్టల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయం చేస్తున్నారు. ఇది గురువారం వరకు కొనసాగనుంది. అనుభవపూర్వక అభ్యాసం పట్ల గీతం యొక్క నిబద్ధతకు, విద్యా పరిజ్ఞానానికి, పరిశ్రమ ఆధారిత ఔషధ పరిశోధనలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఈ కార్యక్రమం ఓ నిదర్శనంగా నిలుస్తోంది.

# నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళ వారం జిల్లాలో పర్యటిం చనున్నారు. ఉదయం 10 గంటలకు నగరంలోని గట్టయ్య సెంటర్‌లో గల క్యాంప్ కార్యాలయంలో.. వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం మూడు గంటల నుంచి ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. న్యూ లక్ష్మీపురం, వల్లభి, గంధసిరి గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. పమ్మి, కమలాపురం, బాణాపురం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ ఆరు గ్రామాల్లో బోర్ వెల్ లను ప్రారంభిస్తారు.ఈ మేరకు.. ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన విడుదలచేశారు.

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**దేశం కోసం ధర్మం కోసం చిత్తశుద్ధితో పనిచేసే ఏకైక పార్టీ బిజెపి**

**మండల పార్టీ అధ్యక్షులు పారేల్లి మహేష్**



చిలుకూరు ఏప్రిల్ 06 (మీడియా టుడే భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చిలుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మహేష్ బిజెపి జెండాను ఆవిష్క రిం చారు అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం యుద్ధ వాతావరణం ఉన్న భారతదేశం ప్రశాంతంగా ఉండడా నికి కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి వల్లనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిజెపి అని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య విచ్చేసినారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్... తిపిరిశెట్టి బసవయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండా శీను, రామినేని నరసింహా వర్మ, మండలమాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు కోడారు సుదర్శన్, మోదుగు కృష్ణారెడ్డి కోడారు రాము,ముక్క ఎల్లయ్య, బానోతు సందీప్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బుడిగ వీరబాబు, వన్నాపురం సతీష్, మీసాల మట్టయ్య, కందరబోయిన సైదులు,బేతవోలు గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ సురేష్, ఆర్లగూడెం అధ్యక్షులు మామిడి నాగయ్య ,ఆతుకూరి కోటేష్, గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కార్మిక నేత బిటి రణదీవే 32వ వర్ధంతి

**సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కే. యాకూబ్**

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 6 )**



ఈరోజు గరిడేపల్లి ఎంఎస్ భవన్ లో భారత దేశ మొట్టమొదటి కార్మిక ఉద్యమ నేత రణదీవే 32వ వర్ధంతి జరిగినది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ 1904లో మహారాష్ట్రలోని బొంబాయిలో జన్మించిన రణదీవే కార్మిక ఉద్యమాన్ని ప్రారంభించి బ్రిటిష్ వాళ్లకి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేసి తనదైన శైలిలో కమ్యూనిస్టు పార్టీలో కీలక భూమిక పోషించి మొట్టమొదట అఖిలభారత ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసి 1975 యూనియన్ స్థాపించి తన సొంత ప్రయోజనాల కన్నా కార్మికుల శ్రేయస్సు కోరుకున్న గొప్ప వ్యక్తి రణదీవే అని అన్నారు, భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు దేశంలో కార్మికుల హక్కుల సాధన కోసం వారి శ్రేయస్ కోసం సుదీర్ఘ పోరాటం చేశారు నేటికీ కార్మిక ఉద్యమాలలో ముఖ్యంగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగే సభల్లో ఆయన పేరును స్ఫూర్తిగా గుర్తుంచుకుంటారు కార్మికులు తమ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేయాలని ఆయన నినాదం ఇచ్చారన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఉమా స్వర్ణ శైలజ ధనలక్ష్మి నాగమణి షంబయ్య ఆర్ వెంకన్న పోలేపల్లి భూగమ్మ భవాని జయమ్మ సుజాత లక్ష్మి వెంకటరమణ కొత్త పాల్గొన్నారు.

# రూ .3 కోట్ల 25 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 6 :**



పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీ నుండి ఐలాపూర్ తాండ వరకు, లాలా బాయి కాలనీ నుండి బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా వరకు రూ.3 కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు , బిటి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. నూతన రహదారుల నిర్మాణం ద్వారా ఆయా కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా రహదారుల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈఈ సురేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్ల పంపిణీ




**జనగామ జిల్లా కొడకండ్ల ఏప్రిల్ 06:**
గ్రామీణ ప్రాంతాల్లో చదువు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికలకు తోడ్పాటు అందించేందుకు వరంగల్ రోటరీ క్లబ్ ముందుకు వచ్చింది. జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు వరంగల్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహరావు ఆధ్వర్యంలో 10 సైకిళ్లను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ పాఠశాలకు రావడానికి సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి అశోక్ రెడ్డి , రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో వారి చదువుకు ఆటంకం కలగకుండా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహరావు మాట్లాడుతూ, “పిల్లలు ముఖ్యంగా బాలికలు విద్యలో ముందుకు సాగాలి. రవాణా సమస్యల కారణంగా ఎవ్వరూ చదువును మధ్యలో వదిలేయకూడదు” అని అన్నారు. అలాగే “విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది. ప్రతి విద్యార్థి తన కలలను నిజం చేసుకోవాలంటే విద్య అనివార్యం. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజం బాధ్యత” అని పేర్కొన్నారు. “బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. వారు చదివితే కుటుంబం, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది” అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ, “మా పాఠశాల విద్యార్థినులు చాలా దూరం నడుచుకుంటూ రావాల్సి వచ్చేది. ఈ సైకిళ్ల వల్ల వారికి ఎంతో ఉపశమనం కలిగింది. ఇకపై చదువుపై మరింత దృష్టి పెట్టే అవకాశముంది” అని తెలిపారు. “రోటరీ క్లబ్ చేసిన ఈ సహాయం మా విద్యార్థుల భవిష్యత్తును మారుస్తుంది” అని ఆయన అన్నారు. బూర్గుల ఫౌండేషన్ అధ్యక్షులు బూర్గుల కమలాకర్ మాట్లాడుతూ, “ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మార్పుకు దారితీస్తాయి. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే మనమందరం కలిసి పనిచేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం మా లక్ష్యం” అని తెలిపారు. మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునుగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఇలాంటి సహాయం చాలా అవసరం. బోడోనికుంట తండా నుండి వచ్చే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయం” అని అన్నారు. “ఈ సైకిళ్లు వారి చదువులో నిరంతరతను తీసుకువస్తాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో కొనసాగాలని ఆశిస్తున్నాం” అని పేర్కొన్నారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇకపై సమయానికి పాఠశాలకు వెళ్లగలమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు రోటరీ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇతర సంస్థలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహరావు , మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునుగంటి వెంకటేశ్వరరావు , బూర్గుల ఫౌండేషన్ అధ్యక్షుడు బూర్గుల కమలాకర్ , బోడోనికుంట తండా సర్పంచ్ బానోతు రవి , మొండ్రాయి గ్రామ ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలోఘనంగాభారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం

**నేలకొండపల్లి ఏప్రిల్ 6 మీడియా టుడే**
భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నాయకుడు నున్న రవికుమార్. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు .భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి పుట్టినప్పటినుంచి. ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలబిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. ఎస్.కె షరీఫుద్దీన్ పార్టీ సీనియర్



నాయకులు భవనాసి దుర్గారావు. ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడుఅనంతు ఉపేందర్ గౌడ్. జిల్లా నాయకులు కోటి హనుమంతరావు. మండల మన్నె కృష్ణారావు. మండల ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన గోవిందరావు. మండల ప్రచార కార్యదర్శి. సూర్య పల్లి జ్ఞానరత్నం. మండల నాయకులు పుట్టా సత్యనారాయణ అల్లు కృష్ణ రావు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంక రమణ. భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల దళిత మోర్చా అధ్యక్షుడు .కొదమగుండ్ల స్వామి దాసు. ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కళలతో జీవనోపాధి సాధ్యం

**- ఐటిడిఏ పీఓ బి. రాహుల్**

**విద్యార్థిని ఇర్పా స్వాతి చిత్రాలకు ప్రశంసలు**

**- ప్రోత్సాహకంగా నగదు అందజేత**





**భద్రాచలం,ఏప్రిల్06(మీడియా టుడే):**
గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు కళలు, చిత్రలేఖనంపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఇర్పా స్వాతి రూపొందించిన పెయింటింగ్‌లను పరిశీలించి ఆమె ప్రతిభను అభినందించారు. ట్రైబల్ మ్యూజియంలో పాత తరం గిరిజనుల చిత్రాలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం రూ.2 లక్షల చెక్కును అందజేసి, విద్యార్థిని ఇర్పా స్వాతికి ప్రోత్సాహకంగా రూ.22,500 నగదు చెక్కును అందించారు. స్వయం ఉపాధి కోర్సులను ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇర్పా స్వాతి రూపొందించిన 16 పెయింటింగ్‌లను పీఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ రజని, కళాశాల టీం లీడర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతులకు ఇచ్చిన భూమిలో ఇండ్ల నిర్మాణాలు చేయటం సరైంది కాదు**

**పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు భూమి అప్పగించాలి -విలేకర్ల సమావేశంలో బోధన్ రైతుల ఆవేదన**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం ,వెలుగుమట్ల భూధాన్ భూమిలో భూదాన్ బోర్డు వారు 31.7 ఎకరాల భూమిని 27 మంది నిరుపేద రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని, 1953 నుంచి 1960 మధ్యకాలంలో ఈ భూములను సాగు కోసం నిరుపేద రైతులకు ఆనాడు అప్పగించటం జరిగిందని బోధన్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూధన్ రైతులు వారి కుటుంబ సభ్యులు బందెల వెంకన్న, బందెల కృష్ణ, రెంటపల్లి మోతరయ్య, ఎస్ కే జానీ మియా లు మాట్లాడుతూ... బోధన్ బోర్డు వారు 1953 నుంచి 1960 సంవత్సర మధ్య కాలంలో పుట్టకోట, గొల్లగూడెం, గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన 27 మంది నిరుపేదలకు సర్వే నెంబర్ 147, 148, 149 సర్వే నెంబర్లలో 31.7 ఎకరాల భూమిని దానంగా సాగు కోసం ఇచ్చారని తెలిపారు. శీలం మంగయ్యకు రెండు ఎకరాలు, షేక్ సైదులు కు ఎకరం 20 కుంటలు, హాబీ కి రెండు ఎకరాలు, రెడ్డి బోయిన రంగయ్యకు రెండు ఎకరాలు, బందెల లక్ష్మయ్యకు ఎకరం, షేక్ అక్బర్ సాబ్ కు రెండు ఎకరాలు, మద్దెల లచ్చయ్యకు ఎకరం, యలీజాల పున్నయ్యకు ఎకరం, మహమ్మద్ ఖాసిం కు ఎకరం 20 గుంటలు , దోమల అచ్చయ్యకు రెండు ఎకరాలు రెంటుపల్లి సుబ్బయ్యకు రెండెకరాలు, పల్నాటి చంద్రయ్యకు రెండు ఎకరాలు ఇలా 27 మందికి భూధాన్ బోర్డు వారు పంట సాగు చేసుకునేందుకు వ్యవసాయ రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని వెల్లడించారు. గత ఏడు సంవత్సరాల క్రితం కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యానికి దిగి మా భూములలో గుడిసెలు వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకున్న తమను తమ కుటుంబ సభ్యులను కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి కొట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఆ గుడిసెలను తొలగించి గుడిసెలు కోల్పోయిన వారికి అదే స్థలంలో ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కు కలిగిన రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా మా భూములను ఎలా ఇతరులకు కేటాయిస్తారని ప్రశ్నించారు .పహాని, పట్టాదారు పాసుపుస్తకాలు హక్కు కలిగి ఉన్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారు జోక్యం చేసుకొని భూములు కోల్పోయిన నిరుపేద రైతులమైన తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో దోమల నాగరాజు, పర్నాటి బుచ్చి రాములు, లకావత్ నాగేశ్వరరావు, దోమల రాము, గండికోట మనీ, కుర్ర రామ సైదులు, ఎస్కే జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం

## గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల ఏప్రిల్ 06:**
మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ లో ప్రజలకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు జిపి కార్యదర్శి ఆంజనేయులు తో కలిసి మార్కెట్ ను పరిశీలించారు . ప్రజలకు కావలసిన సౌకర్యాల ను గురించి చర్చించారు. ముఖ్యంగా మహిళాల కోసం మరుగు దొడ్లు, తాగు నీరు, లైట్ లు, గ్రౌండ్ లెవెలింగ్ పనులను త్వరలో చేయిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు అందే అరుణ్ కుమార్, వెంకన్న,ప్రేమలత ధర్మేందర్ ఎఫ్ ఏ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రేటు పొందిన కమలాకర్‌కు మాజీ గవర్నర్ బండారుదత్తాత్రేయ అభినందనలు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 6**



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం నుండి డాక్టరేట్ పొందిన డా. పోతులపల్లి కమలాకర్‌ను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం బెక్కెం గ్రామానికి చెందిన కమలాకర్, సాధారణ గ్రామీణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి డాక్టరేట్ సాధించడం స్పూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశోధనలో ప్రొఫెసర్లు డా. బి. సురేష్ కుమార్ మరియు డా. జె. ఉపేందర్ అందించిన మార్గదర్శకత్వం కీలకమని కమలాకర్ తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులు మరియు మిత్రుల సహకారం కూడా ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. యువత కృషితో ముందుకు సాగి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ గవర్నర్ ఆకాంక్షించారు.

# మర్కుక్ లోఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుక

## జెండా ఎగరేసిన అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి

**మర్కుక్ ఏప్రిల్ 6(మీడియా టుడే)**



అంత్యోదయ స్ఫూర్తితో.. సుపరిపాలన లక్ష్యంగా.. సేవయే పరమావధి – దేశమే ప్రథమం అంటూ జనసంఘ్ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సేవకే అంకితమై, నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మర్కుక్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి గారు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు రమేష్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శులు కుంట సత్యం, పాల మహేందర్, నాయకులు మహేష్ చంద్రం, స్వామి, మధు, గణేష్ ,సంతోష్, కొండలు, సంజీవ్ రెడ్డి, కిషోర్ రెడ్డి,బాలకృష్ణ, అశోక్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**మర్కుక్ ఏప్రిల్ 6 (మీడియా టుడే)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామారకుంట గ్రామానికి చెందిన పైతార అశోక్ కు 18000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కు రూపంలో విడుదల అయినా నిధులను గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ పాలకవర్గ సభ్యులతో కలిసి బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ పత్తి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ దేవి విజయ రమేష్,పత్తి స్వప్న వెంకటేష్,కీర్తి సతమ్మ కృష్ణ,పాలక వర్గ సభ్యులు కార్యకర్తలు పరమేష మాదరి, బాలరాజు,బానుచందర్ యాదవ్,రమేష్,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, ఏప్రిల్ 7, 2026

# నర్సంపేటలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్రజా విశ్వాసంతో బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదిగింది: గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06,మీడియా టుడే.**
సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల మధ్య క్రియాశీల రాజకీయాలు కొనసాగించడం వల్లే భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న దేశ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకున్న అంత్యోదయ సిద్ధాంతం ఆధారంగా బీజేపీ ఆవిర్భవించిందన్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ దేశవ్యాప్తంగా బలమైన రాజకీయ శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు.అవినీతి రహిత, పారదర్శక పాలనకు బీజేపీ ప్రతీకగా నిలుస్తోందని, దేశాభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చూపిన సుపరిపాలన మార్గంలో, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. “వికసిత్ భారత్” లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువస్తోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీకి రోజురోజుకు ప్రజా మద్దతు పెరుగుతోందని, రాబోయే రోజుల్లో యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి వర్గాలు సహా అన్ని వర్గాల ప్రజల ఆదరణతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో కూడా పార్టీ జెండాను మరింత ఎత్తులో ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో–కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరు రోజారాణి, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు, కుంభం కోమల్ రెడ్డి, బాల్నే జగన్, దుగ్యాల సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షుడు కొంకీసా విఘ్నేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్రాచారి, పులిపాక అశోక్, శోభన్, చిల్వేర్ అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, ఆముదాల రమేష్, సామల సాయి, నూనె రంజిత్, కట్ల మహేందర్, నరసయ్య, అల్లం నిఖిల్, వేల్పుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ఆఫీసర్ నిర్లక్ష్యం

### 35వ వార్డు ప్రజల ఆగ్రహం - డ్రెయిన్ సమస్యలు, చెత్త నిర్వహణలో వైఫల్యం

### అధికారిని మార్చాలని కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు





**జగిత్యాల మీడియా టుడే – ఏప్రిల్ 6**
జగిత్యాల పట్టణంలోని 35వ వార్డులో విధులు నిర్వర్తిస్తున్న వార్డు ఆఫీసర్ సాగర్ నాయక్‌పై స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. వార్డు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ షోయెబ్ అహ్మద్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు.వార్డు పరిధిలోని 5-6-88 నుండి 5-6-87/1 వరకు ఉన్న మురికి కాలువలో సిల్ట్ పేరుకుపోయి దుర్వాసన, దోమల సమస్యలు తీవ్రంగా పెరిగినా, గత సంవత్సరం నుంచి పలుమార్లు తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కాలువలో సరైన స్లోప్ లేకపోవడం వల్ల మురికి నీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇక చెత్త సేకరణ వ్యవస్థ కూడా సక్రమంగా లేదని, చెత్తబండి క్రమం తప్పకుండా రాకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని ఫిర్యాదులో వెల్లడించారు. పారిశుద్ధ్య పనులు కూడా నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని, చెత్త కుప్పలు నెలల తరబడి అలాగే ఉన్నప్పటికీ సంబంధిత అధికారి స్పందించడం లేదని విమర్శించారు.ఈ సమస్యలపై ప్రశ్నిస్తే పై అధికారులపై నెపం వేస్తూ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. కాబట్టి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వార్డు ఆఫీసర్‌ను తక్షణమే మార్పు చేసి, బాధ్యతాయుతమైన కొత్త అధికారిని నియమించాలని కలెక్టర్‌ను కోరారు.

# గూడూరు నియోజకవర్గ సాధనకు ఉద్యమం ఉధృతం

### రౌండ్ టేబుల్ సమావేశం - భారీ ర్యాలీ - తహసిల్దార్‌కు వినతి పత్రం




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 06)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గూడూరు నియోజకవర్గం ఏర్పాటు కోసం సమరశీల పోరాటాలు చేపట్టాలని గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కన్యక పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆదివాసి వీరుడు కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, తహసిల్దార్ నాగ భవానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరు మండల కేంద్రాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గూడూరు మండలంలో సుమారు 70 వేల మంది జనాభా ఉండగా, అందులో 70 శాతం ఆదివాసి, గిరిజనులు ఉన్నారని, మిగతా 30 శాతం గిరిజనేతరులు ఉన్నారని తెలిపారు.గూడూరు ప్రాంతం స్వాతంత్ర్యం అనంతరం షెడ్యూల్డ్ ఏరియాగా గుర్తింపు పొందిందని, గిరిజన చట్టాలు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. మహబూబాబాద్‌కు 30 కి.మీ, నర్సంపేటకు 20 కి.మీ దూరంలో ఉన్న గూడూరు భౌగోళికంగా కూడా అనుకూల కేంద్రంగా ఉందన్నారు.1909 నుంచే గూడూరు పాత తాలూకా కేంద్రంగా ఉన్నదని, గతంలో పరిపాలనా కేంద్రంగా సేవలందించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం గూడూరులో పోలీస్ సర్కిల్, ఎక్సైజ్, అటవీ శాఖ సబ్ డివిజన్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పంచాయతీరాజ్, ఆర్ అ బి, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసీడీఎస్ వంటి పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని వివరించారు.డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో గూడూరును నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం సముచితమని పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మేరెడ్డి సురేందర్, రణధీర్ , శ్రీపాల్ రెడ్డి, నూకల సురేందర్, భరత్ కుమార్ రెడ్డి, లింగా రెడ్డి, సుధీర్ రెడ్డి, కత్తి స్వామి, ఎండీ ఖాసీం, చిట్టె వెంకన్న, వెంకట కృష్ణా రెడ్డి, గుర్రం యాకాంబ్రం, చెల్పూరి వెంకన్న, బ్రహ్మచారి, సంపత్ రావు, కటార్ సింగ్, సమ్మక్క, సునావత్ రాధా, సుచిత్ర, పద్మ, కొమ్ములు నాయక్, పింగిలి శ్రీనివాస్ తదితరులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించండి

### సర్పంచ్ మండవ వెంకటాద్రి




**మునగాల ఏప్రిల్ 06 మీడియా టుడే–:**
మునగాల మండలం కలకోవ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మరియు వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని బడిఈడు కలిగిన పిల్లలందరూ బడిలో చేరాలని ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందించే వస్తువులను వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ వారి పిల్లలను పాఠశాలలకు పంపాలని విజ్ఞప్తి చేశారు, ఇట్టి కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజు రామ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి, వార్డు సభ్యులు నవ్య, ఉపాధ్యాయులు వీరబాబు, వెంకటేశ్వర్లు, సైదులు, మహేశ్వరి, కిరణ్, కళ్యాణ్, దినేష్, పంచాయతీ సెక్రటరీ సైదులులి సిఆర్పి రాజేంద్రప్రసాద్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

### సర్పంచ్ పాలకు సురేష్




**కోదాడ, ఏప్రిల్ 06 (మీడియా టుడే)–:**
ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలను చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచి పాలకి సురేష్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్ నందు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో ఇంగ్లీష్ మీడియం లో విద్య ను అందిస్తున్నారు కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాక సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులను గవర్నమెంట్ స్కూల్లో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్ వనపర్తి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ కృష్ణ, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ఏఎంసీ నరసింహారావు - రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**మీడియా టుడే మధిర:**
రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఏఎంసీ చైర్మన్ బండారు నరసరావు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎర్రుపాలెం సొసైటీ నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు రైతులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా కొని తీరుతుందని ఇది రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులు ఆరుగాల పండించిన పంటలను కొనుగోలు చేస్తుందని ధీమావ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీఈవో శివారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అశ్విని ఆయా గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే

మంగళవారం, ఏప్రిల్ 7, 2026

## పాలపాటి శాంతయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాల మహానాడు నాయకులు

**నేలకొండపల్లి ఏప్రిల్ 6 మీడియా టుడే**



రిటైర్డ్ తాసిల్దార్ పాలపాటి శాంతయ్య ఆదివారం మృతి చెందారు.ఆయన మృత దేహాన్ని సోమవారం ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్. హైకోర్టు అద్వకేట్ పల్లా రాజశేఖర్. ధనాల కొండయ్య. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి చార్లెస్. ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు నోసిన బాలస్వామి. తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం. తెలంగాణ ఉద్యమకారుడు .ఖమ్మంజిల్లా మాలమహానాడు ఉపాధ్యక్షుడుసల్లూరి దేవసహాయం. సదాశివపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పాలపాటి సురేష్. దుంపల సుధాకర్. తదితరులు సందర్శించినివాళులర్పించారు.మా ఆయన మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు.వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

## ఉమ్రా యాత్రను ముగించుకోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకున్నా ఇస్లామిక్ మతస్థులు స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**

ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా ఉమ్రా యాత్రికులు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. అయితే ఉమ్రా యాత్రికులు ఎలాంటి భయాందోళనకు గురికారాదని ఆల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ తెలిపారు. 15 రోజుల భారత్ లోని వివిధ రాష్ట్రాలకు చెందిన యాత్రికులు బయలుదేరి వెళ్లిన ఉమ్రాయాత్రను విజయవంతంగా పూర్తి చేసి ఈరోజు తిరిగి స్వస్థలాలకు చేరుకున్నారు. అయితే శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న యాత్రికులను కుటుంబ సభ్యులు పూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఆల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ.... భగవంతుని సన్నిధికి చేరుకునేందుకు ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని దేవుడి కృప మనపై ఉంటే ఎక్కడికైనా విజయవంతంగా చేరుకుని వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తన వెంట వచ్చిన ఉమ్రా యాత్రికులు ఎక్కడ కూడా ఎలాంటి అసౌకర్యానికి గురి కాలేదని అన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లే వారు ఎలాంటి అపోహలకు గురి కావద్దని అన్నారు. యుద్ధం కారణంగా అనేకమంది భయభ్రాంతులకు గురవుతున్న సంగతి తెలిసిందే. కానీ స్వయంగా ఉమ్రా యాత్ర చేసిన తమకు అక్కడ పరిస్థితి ఏంటో తెలుసునని అన్నారు. ప్రశాంత వాతావరణంలో మక్కా, మదీనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశామని తెలిపారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు తమ ఉమ్రా యాత్రలో ఉన్నారని తెలిపారు. పెద్దలే కాదు చిన్న పిల్లలు కూడా తమ వెంట వచ్చారని ఎవరికి కూడా ఎలాంటి అసౌకర్యం కలగలేదని అన్నారు. ఉమ్రా యాత్ర చేసే వారు వచ్చేనెల 20 తేది లోపు తమను సంప్రదించాలని కోరారు. బైట్: ఫయాజ్ అలీ ఆల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్

## నేలకొండపల్లి నూతన తాసిల్దార్ రాం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ఎస్ నాయకులు



**నేలకొండపల్లి ఏప్రిల్ 6 మీడియా టుడే**

నేలకొండపల్లి మండలానికి నూతనంగా నియమితులైన తాసిల్దార్ రామ్ ప్రసాద్ ని సోమవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎఫ్ పార్టీ అధ్యక్షుడు ఉన్న బ్రహ్మయ్య ఆధ్వర్యంలోమర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో. ఖమ్మంజిల్లా డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ నాగుబండిశ్రీనివాసరావు,నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కోటి సైదా రెడ్డి , తిరుమలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మదనపుప్రవీణ్ , నేలకొండపల్లి గ్రామపంచాయతీ 7వ వార్డ్ మెంబర్ ఎలమంద, నేలకొండపల్లి మండల బి.ఆర్ పార్టీ నాయకులు రేణు బాబు, పద్మారావు, చందర్ తదితరులు పాల్గొని తాసిల్దార్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధి పోలీసుల ప్రధాన లక్ష్యం

### ఆదీవాసీ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్04(మీడియా టుడే):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఏజెన్సీ గ్రామాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కమ్యూనిటీ హాళ్ళను ప్రారంభించారు.చర్ల మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన కుర్నపల్లి,బత్తినపల్లి,చెన్నాపురం,దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప,ముల్కనపల్లి ఏజెన్సీ గ్రామాల్లో నివసించే ఆదీవాసీ ప్రజలకు పలు కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చర్ల మండలం బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో కూడా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు.ముఖ్యంగా చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి ఏజెన్సీ గ్రామానికి విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే వారికి కమ్యూనిటీ హాళ్ళను అందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్న పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ,దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య,ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ,సీఆర్పీఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**100 డయల్ కు తక్షణమే స్పందించి బాధితులకు అండగా ఉండాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్06(మీడియా టుడే):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు .అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు.పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐ నాగబాబు,ఎస్సై శ్రావణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# గీసుగొండలో ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్‌ను ఢీకొట్టిన టాటా ఏసీ - వ్యక్తి అక్కడికక్కడే మృతి



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06,మీడియా టుడే.** గీసుగొండ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన భూక్య రవి (36) రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.మృతుడు భూక్య రవి, తండ్రి రాంజీ, వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని పురానాపూల్, బహదూర్‌పుర ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఈయన ఏప్రిల్ 4న తన స్వగ్రామానికి వచ్చి, తిరిగి ఏప్రిల్ 5 అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్‌కు బయలుదేరినట్లు సమాచారం.అర్ధరాత్రి సుమారు 11:30 గంటల సమయంలో, గీసుగొండ మండలం హర్జా తండా గ్రామ పరిధిలోని ఓంకార్ స్తూపం సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న పల్సర్ బైక్‌ను, వరంగల్ వైపు నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొట్టింది.పోలీసుల కథనం ప్రకారం, టాటా ఏసీ వాహనాన్ని నడుపుతున్న పొన్నం వంశీ అనే డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు బైక్‌పై ప్రయాణిస్తున్న రవి రోడ్డుపై పడిపోగా, తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి తమ్ముడు భూక్య కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, టాటా ఏసీ డ్రైవర్‌పై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**.జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య**

**.వారసత్వ రాజకీయాలు లేని ఏకైక పార్టీ బిజెపి.**

**.చిన్నంబావి అంబేద్కర్ చౌరస్తాలో**

**ఎగిరిన కాషాయ జెండా సంబరాల్లో మునిగిపోయిన బిజెపి నాయకులు**

**మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 6**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చిన్నంబావి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరావేసిన మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ వాజ్ పై నాయకత్వం నుండి ఈరోజు పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ పరిపాలన భారత దేశ ప్రజలు మళ్లీ మోడీ ఏ రావాలని కోరుకుంటున్నారు.పార్టీ కోసం దేశ ప్రజల కోసం ఒక్కరోజు కూడా సెలవు తీసుకొని నిస్వార్థపరుడైనటువంటి నాయకుడు నరేంద్ర మోడీ. ఒక భారతీయ జనతా పార్టీలోనే వారసత్వ రాజకీయాలు లేకుండా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే భారతీయ జనతా పార్టీ అని నాయకులు ప్రస్తావించారు.జెండా ఆవిష్కరణ తర్వాత స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మేకల చెన్నయ్య యాదవ్ గణేష్ రెడ్డి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 6 :**
సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అమీన్ పూర్ పోలీసులు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని బీ ఎస్ ఆర్ కాలనీ వాసులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్లకు వచ్చే ఆఫర్ లకు ఆకర్షితులై మెసేజులు ఓపెన్ చేయవద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓ టీ పీ అడిగితే చెప్ప వద్దని అన్నారు. అవగాహన కార్యక్రమం అమీన్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ రామ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 6:**
రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి అవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 45సంవత్సరాలలో ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన రాజకీయ పార్టీగా నిలిచిందని....డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయల ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతంతో పార్టీ అవిర్భావించిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లేడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, కునారపు మానస భూమేష్, వేముల మౌనిక రాము, తోపారపు ప్రశాంతి సురేష్, నాయకులు సతీష్ సామల, చంద రమేష్, కైరం సుదర్శన్, బన్న సంజీవ్, కదర్ల శ్రీనివాస్, ఏళ్ళగౌడ్, అల్లె నర్సయ్య, సింగని సతీష్, మూగల రవితేజ, పల్లికొండ భీమలింగం, దాసరి సంతోష్, అందె శంకర్, ఆడేపు రాజీవ్, పల్లికొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**కట్కాపూర్ గ్రామంలో....**
మండలంలోని కట్కాపూర్ గ్రామంలో బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షులు సల్లూరి తిరుపతి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ప్రపంచంలో 19కోట్ల కార్యకర్తలు గల ఏకైక పెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని.... ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు ఒక కుటుంబం లాంటిదని అన్నారు. భారతీయ జనతా పార్టీలో పని చేసే ప్రతి ఒక్క కార్యకర్త దేశ సేవలో సామాజిక సేవలో లీనమైపోతాడని అన్నారు. భారతీయ జనతా పార్టీలో పని చేయడం సైనిక దళంలో పనిచేసినంత భావనను ఇస్తుందన్నారు. అందుకే పార్టీలో పనిచేసే ఒక సాధారణ కార్యకర్త కూడా ప్రధానమంత్రి స్థాయికి ఎదగలిగే పరిస్థితి బిజెపిలో మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుర్ర గణేష్, రకం నర్సయ్య, దిశ కమిటీ సభ్యులు బిక్కు, సల్లూరీ తిరుపతి, మదం మల్లేష్, భారతపు నర్సయ్య, ఇట్నేని అనిల్, భారతపు అనిల్, రంజిత్, సిద్దు, తిరుపతి, గంగన్న, బుచ్చన్న, చంద్రం, మల్లయ్య, బుచ్చిరెడ్డి, నరేష్, నితిన్, రాజన్న, నరేందర్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం ప్రాణం తీసింది



**అనంతగిరి ఏప్రిల్ 06 మీడియా టుడే-:**
అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన ఈద కరుణాకర్ (22) ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కోదాడ నుంచి స్వగ్రామానికి మోటార్ సైకిల్ పై వెళ్తుండగా తమరబండ పాలెం శివారులో సుందరయ్య కాలనీ సమీపంలో వాహనం అదుపుతప్పి పంట కాలువలో పడింది. తలకు తీవ్ర గాయాలతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు.మృతుడి అక్క సిహెచ్ అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

### భట్టి చేసిన పీపుల్ పాదయాత్ర మూడుసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా

# అదిలాబాద్ జిల్లా పిప్పిరి లో జరిగిన సభకు భారీగా తరలి వెళ్లినఖమ్మం జిల్లా నాయకులు





**నేలకొండపల్లి ఏప్రిల్ 6 మీడియా టుడే**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటికీ మూడు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో భారీబహిరంగ సభనిర్వహించారు ఈ బహిరంగ సభకుఖమ్మం జిల్లా నుంచి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడునూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్.రాయలనాగేశ్వరరావు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో తోపాటు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని, రాయగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ బోయిన వేణు,యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులున్నారు.

# గుడ్ లైఫ్ పాలిక్లినిక్‌ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్

**కొండాపూర్ మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 6:**
ప్రేమ్ నగర్ ఏ-బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా గుడ్ లైఫ్ పాలిక్లినిక్ వైద్యులు డా. యం. ప్రశాంత్, డా. కే. కార్తీక్ ల కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బస్తీలలో నివసించే పేద ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. ఆర్థికంగా బలహీన వర్గాల వారు పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితుల్లో, ఇలాంటి పాలిక్లినిక్‌లు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ గుడ్ లైఫ్ పాలిక్లినిక్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు సేవలందించనున్నారు. జనరల్ ఫిజీషియన్‌తో పాటు పిల్లల వైద్యులు, మహిళల ఆరోగ్య నిపుణులు (గైనకాలజిస్ట్), మరియు ఇతర స్పెషలిస్టులు కూడా అందుబాటులో ఉన్నారు. తక్కువ ఖర్చుతో పరీక్షలు, మందులు అందించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్



నాయకులు నాగరాజు, సయ్యద్ ఉస్మాన్, షేక్ ఇమామ్, షేక్ జలీల్, సయ్యద్ ఘని, మంగలి కృష్ణ, సంజు, సయ్యద్ అమీనుద్దీన్, నదీమ్, సంతోష్, విజయ్ కుమార్, అబ్దుల్ రజాక్, హనుమంతు రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఏప్రిల్ 6:**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 49.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులు తో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, బబ్లీ సింగ్, సుమన్,రమేష్, నరసింహ, దినేష్ యాదవ్, ఉమేష్, వెంకటేష్, శివ, నర్సింగ్ రావు,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ ఇంటింటి కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్

# డాక్టర్ కె నారాయణ రాక ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి**
రాజేంద్రనగర్, ఏప్రిల్ 06,ఇంటింటి సిపిఐ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ, జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య లు మంగళవారం నాడు శంషాబాద్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలో సోమవారం శంషాబాద్ మండల కేంద్రంలోని ఒక హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకులు నారాయణ అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవకారుడు అని తెలిపారు.ఆయన



ఇంటింటి సిపిఐ కార్యక్రమంలో ఎండను లెక్కచేయకుండా మండుటెండల్లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో ఆయన పాల్గొనడం క్రింది శ్రేణి నాయకత్వానికి ఆదర్శం అవుతారని ఆయన తెలిపారు. రేపటిఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి ఏప్రిల్ 06 మీడియా టుడే-:**
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసిల్దార్ హిమబిందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, మధ్యవర్తుల ద్వారా నష్టపోకుండా నేరుగా ధాన్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (మీస్రా) ప్రకారం రైతులకు లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కేంద్రంలో ధాన్యం తూకం, చెల్లింపుల



ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏవో దేవపంగు ప్రసాద్, సర్పంచ్ కంటూ లాజర్, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గాదె వెంకన్న,సీఈఓ ఉయ్యాల నాగేశ్వరరావు, నాయకులు గింజుపల్లి సురేష్, సిబ్బంది వీరయ్య, మాధవి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మర్కుక్ ఏప్రిల్ 6 (మీడియా టుడే)**

మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3.వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.ఈ రోజు ధనమైన సుజాతస్వామి గారి గృహప్రవేశం లో పాల్గొన్న సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి గారు ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు.500 కే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, దేగల నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# గొల్లపెల్లి మండలంలో కల్యాణ లక్ష్మి, CMRF చెక్కుల పంపిణీ

**గొల్లపెల్లి, ఏప్రిల్ 6: జగిత్యాల జిల్లా. . మీడియా టుడే ( సట్టా రాజశేఖర్)**

గొల్లపెల్లి మండలం చిల్వకోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ..ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.మండలానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి పథకం కింద 24 మంది లబ్ధిదారులకు సుమారు రూ.24 లక్షల చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 107 మందికి సుమారు రూ.28 లక్షల 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి అందజేశారు.అదేవిధంగా చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాసా లక్ష్మీరాజం కు రూ.3 లక్షల గాాజ ను అందించారు.కార్యక్రమం అనంతరం అదే గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ



కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన వెల్గటూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ

## కాంగ్రెస్ పార్టీకి షాక్



**జగిత్యాల జిల్లా. మీడియా టుడే ( సట్టా రాజశేఖర్ )**
**జగిత్యాల రూరల్ ఏప్రిల్.06**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్ సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి, బిజెపి పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబారిపేటలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మామిడిపల్లి ప్రసాద్ సుమారుగా 100 మంది తన అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి పెట్టుబడిదారుల గుత్తాధిపత్యంలో కొనసాగుతుందే తప్ప పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. 46 ఏళ్ల క్రితం కేవలం రెండు పార్లమెంటు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు మూడు దఫాలుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టడం హర్షనీయమని, గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని, నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితుడనై బిజెపి పార్టీలో చేరానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారం చేపట్టేది బిజెపి పార్టీయేనని మామిడిపల్లి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హన్మంతరావు, నాయకులు తిరుమల ప్రమోద్ గౌడ్, మంచికట్ల రవి, గోపినవేని గంగాచలం యాదవ్, మామిడిపల్లి రమేష్, ముచ్చర్ల రాజు, ఎర్రోజు శ్రీనివాస్, మామిడిపల్లి మధుకర్, మెడపట్ల శిరీష్, మామిడిపల్లి సత్తయ్య, ఆరెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

## -కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 06 :**

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, లక్ష్మి కిరణ్ రెవెన్యూ, ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డుల ఆందోళన

## కొత్త టెండర్ వెంటనే పిలవాలని సిఐటియు డిమాండ్

**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 06 2026:**



మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా దాదాపు 220 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమస్యపై ఎస్సికెఎస్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన, ఆందోళనకు పిలుపునివ్వగా భారీ సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.సోమవారం మందమర్రి మార్కెట్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేసిన అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పోరాటానికి మద్దతుగా సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీతో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కార్మికులను టెండర్ ఆలస్యాన్ని కారణంగా చూపిస్తూ ఉపాధి నుంచి దూరం చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా "రేపు, మాపు" అంటూ టెండర్ ప్రక్రియను లాగడం వల్ల కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. సంస్థ ఆస్తులను కాపాడే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ఏరియా జిఎం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి, పాత కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలన్నింటినీ, ప్రజల మద్దతును కూడగట్టి పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, బెల్లంపల్లి మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాసర్ల రాజాలింగు తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**మీడియా టుడే. జగిత్యాల**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# నిరుపేద యువతి వివాహానికి గ్రామస్తుల చేయుత



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 6:**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన పల్లికొండ లత నరేందర్ ల కూతురు వైశాలి వివాహానికి గ్రామస్తులు సోమవారం ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో వివాహానికి చేయూత అందించాలని వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయగా తల కొంత నగదు అందించగా 18516రూపాయలు జమ కాగా నగదును సోమవారం వివాహ సమయానికి యువతికి అందించారు. కొందరు యువకులు కలిసి 5000రూపాయల ఆర్థిక చేయూత చేశారు. మా కుటుంబ పరిస్థితులను చూసి సహాయం చేసిన వాళ్ళకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయం చేసిన యువత...గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిర్రాకుంట మాజీ సర్పంచ్ కొమురయ్యకు నివాళులు

**మందమర్రి / మీడియా టుడే,ఏప్రిల్ 6 2026 :**




మందమర్రి మండలంలోని చిర్రాకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓద్నల కొమురయ్య మృతదేహానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కొమురయ్య చేసిన సేవలను నల్లాల ఓదేలు స్మరించుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కొమురయ్య మరణం చిర్రాకుంట గ్రామానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని కొమురయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మందమర్రిలో చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి / మీడియా టుడే,ఏప్రిల్ 6 2026:**




మందమర్రి మార్కెట్ ఆంధ్ర బ్యాంక్ ఆవరణలో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు .కడలి రామయ్య, మాదిరెడ్డి మాధవరావు,తాడికొండ డేవిడ్ రాజు,తమ్మిశెట్టి సుభాష్ ల జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్తుకు సుదర్శన్ మాట్లాడుతూ.. మండుటెండల్లో వేసవి దాహాన్ని దృష్టిలో పెట్టుకొని దాతలు శ్రీనివాస్,సుకుమార్,లూథర్,విజయ్ కుమార్ లు ఈ కార్యక్రమనికి ముందుకు వచ్చారుని.తమ తండ్రుల జ్ఞాపకార్థం సేవ చేయడం గొప్ప విషయంఅని అన్నారు, మందమర్రి ప్రజలు ఈ చలివేంద్రంఉపయోగించుకోవాలని ఉదయం నుండి సాయంత్రం వరకు నిత్యం ఇక్కడ మంచినీరు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# రాక్షసులను మళ్లీ...

(మొదటిపేజీ తరువాయి)

ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే మళ్లీ పిప్రి గ్రామానికి వచ్చాం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పుష్కరాల్లోపు బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నది వెంట ఉన్న ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. పాలమూరు జిల్లాతో సమానంగా ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. ఎర్రబస్సు ఎరగని ఆదిలాబాద్ జిల్లాలో వచ్చే జూన్ 2వ తేదీలోపు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. "జిల్లాల సరిహద్దులను మార్చవద్దని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. 2029 మార్చి 31 వరకు మండలాలు, రెవెన్యూ డివిజన్లను మార్పు చేసే అవకాశం లేదు. ఆ తర్వాత కమిషన్ వేసి బోథ్‌తోపాటు ఇతర ప్రాంతాలను రెవెన్యూ డివిజన్‌గా మార్చే అవకాశం ఉంది" అని హామీ ఇచ్చారు. బతుకమ్మ పండుగకు గతంలో ఆడబిడ్డలకు పాలపిట్ట రంగు చీరలను పంపిణీ చేశామని, వచ్చే పండుగకు చిలుక పచ్చ రంగు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

**అంతరాలు లేని సమాజమే మా ప్రభుత్వ లక్ష్యం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్రవ్యాప్తంగా 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో అంతర్జాతీయ వసతులు, సౌకర్యాలను కల్పిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. పిప్రి బహిరంగ సభ ఏర్పాటు ఆలోచన ముఖ్యమంత్రిదేనని, అది తన ఆలోచన కాదని తెలిపారు. ఈ రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పీపుల్స్ మార్చ్ సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకే పిప్రి గ్రామానికి మళ్లీ వచ్చామని చెప్పారు. పిప్రి నుంచి ఖమ్మం జిల్లా వరకు 1,400 కి.మీల మేర ప్రజలకు అనేక హామీలు ఇచ్చామని, వాటన్నింటినీ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి మానవత్వం ఉందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో 5 లక్షల జీవితా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. తనతోపాటు సీఎం, క్యాబినెట్‌లో ఉన్న వారంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని, పేదల సమస్యలు, బాధలన్నీ తెలుసని అన్నారు.

# పంట అమ్మకం దాకా రైతు వెంటే!

భారతదేశంలో రైతు కోసం కనీస మద్దతు ధర (మినిమమ్ సపోర్ట్ ప్రైస్--ఎమ్ఎస్‌పీ) ప్రకటించడం కొత్త విషయం కాదు.



కానీ రైతు పంటను గిట్టుబాటు ధరకు నిజంగా కొనుగోలు చేయడం మాత్రం ఇప్పటికీ చాలా చోట్ల జరగడం లేదు. అందుకే ఈ రోజు రైతు అడుగుతున్న అసలు ప్రశ్న-- "ప్రభుత్వం ధరను మాత్రమే ప్రకటిస్తుందా? లేక రైతు పంటను నిజంగా కొనుగోలు చేస్తుందా?". ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం తన చర్యలతో సమాధానం చెబుతున్నది. రైతు భరోసా, రుణమాఫీ, పంట నష్టం సహాయం, పంట బీమా, సన్న రకపు ధాన్యానికి బోనస్, మొక్కజొన్న-- జొన్నలకు ఎమ్ఎస్‌పీ కొనుగోళ్లు, మార్క్‌ఫెడ్ ద్వారా మార్కెటింగ్ భరోసా... ఇవన్నీ కలిపి చూస్తే తెలంగాణలో ప్రస్తుతం ఉన్నది కేవలం వ్యవసాయంపై మాట్లాడే ప్రభుత్వం కాదు-- రైతు పక్షాన నిలబడి, రైతు జీవితాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకున్న ప్రభుత్వం అన్నది స్పష్టమవుతున్నది. భారతదేశంలో వ్యవసాయంపై చర్చ జరిగేటప్పుడు చాలా సందర్భాల్లో మనం ఉత్పత్తి గురించే ఎక్కువగా మాట్లాడుతుంటాం. దిగుబడులు ఎలా పెంచాలి, మెరుగైన విత్తనాలు ఎలా అందించాలి, సాగునీరు ఎలా కల్పించాలి, యాంత్రీకరణ ఎలా తీసుకురావాలి... ఇవన్నీ అవసరమైన అంశాలే. కానీ రైతు జీవితాన్ని దగ్గరగా గమనించిన నాకు ఒక విషయం స్పష్టంగా తెలుసు-- రైతు అసలు సమస్య పంట పండించడం కాదు, పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవడమే. ఒక రైతు విత్తనం వేస్తాడు. ఎరువు వేస్తాడు. కూలి ఖర్చు పెడతాడు. ప్రకృతి విపత్తులను, తెగుళ్లను, మార్కెట్ అనిశ్చితిని ఎదుర్కొంటాడు. కానీ చివరికి తన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడు సరైన ధర రాకపోతే, అతని కష్టం అంతా విలువ కోల్పోయినట్టే! అందుకే రైతు సంక్షేమం అంటే కేవలం పంట పండించే దశలో సాయం కాదు, పంట అమ్ముకునే దశలో కూడా ప్రభుత్వం రైతు పక్కన నిలవాలి. ఇదే తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ దృక్పథం. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనేక పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తోంది. కనీస మద్దతు ధర ప్రకటించడం తప్పు కాదు. కానీ రైతు అడిగే అసలు ప్రశ్న ఏమిటంటే-- "ప్రకటించిన మద్దతు ధర రైతు చేతికి నిజంగా చేరుతోందా?" అన్నది. మద్దతు ధర కాగితాలపై ఉండొచ్చు. ప్రకటనల్లో ఉండొచ్చు. కానీ రైతు మార్కెట్ యార్డుకు వెళ్లినప్పుడు, అక్కడ వ్యాపారి తక్కువ ధర చెబితే, ప్రభుత్వ కొనుగోలు లేకపోతే ఆ కనీస మద్దతు ధర ఉపయోగం రైతుకు ఉండదు. అందుకే-- కనీస మద్దతు ధర అంటే కేవలం ప్రకటన కాదు, రైతు చేతికి అందే హామీ కావాలి. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక స్పష్టమైన మార్గాన్ని చూపుతోంది. ఈ రోజు దేశంలో చాలా రాష్ట్రాలు కనీస మద్దతు ధర గురించి మాట్లాడుతున్నాయి. కానీ తెలంగాణ మాత్రం కనీస మద్దతు ధరను రైతు జీవితంలో అమలయ్యే విధానంగా మార్చుతోంది. కేంద్ర ప్రభుత్వం ాతీఅషవ ాబజూజూశీతీ ాషష్ట్రవవఎవ (ూబా) కింద ప్రధానంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి కొన్ని పంటలకు మాత్రమే పరిమిత మద్దతు ఇస్తోంది. అంతేగాక, రాష్ట్రం మొత్తం ఉత్పత్తిలో కూడా కేవలం 25శాతం వరకు మాత్రమే కొనుగోలు చేసే పరిమితి ఉంది. అంటే కనీస మద్దతు ధర ప్రకటించినా, రైతులందరికీ పూర్తి రక్షణ ఉండదు. ఇక్కడే తెలంగాణ భిన్నంగా ఆలోచిస్తోంది. రైతు కోసం ధర ప్రకటించడం కాదు, రైతు పంటను కొనుగోలు చేయడం ముఖ్యం అని తెలంగాణ నిరూపిస్తోంది.తెలంగాణ ప్రభుత్వం రైతులకు కేవలం కనీస మద్దతు ధర మాత్రమే కాకుండా, సన్న రకపు ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తోంది. ఇది రైతుకు నేరుగా అదనపు ఆదాయం. దిగుబడిని బట్టి ఎకరాకు రూ.20,000 నుంచి రూ.25,000 వరకు అదనపు లాభం రైతులకు లభిస్తోంది. ఇది ఒక ముఖ్యమైన అంశం, ఎందుకంటే వ్యవసాయ విధానం కేవలం "ఎంత పండింది?" అన్నదానికే పరిమితం కాకూడదు. "రైతు చేతిలో ఎంత మిగిలింది?" అన్నదే అసలు ప్రశ్న. ఈ ప్రశ్నకు తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో సమాధానం చెబుతోంది.

# ఒక్క రోజులో ఇరాన్‌ను..

(మొదటిపేజీ తరువాయి)

అంతకుముందు ఈజిప్టు, తుర్కియే, పాక్ దౌత్యవేత్తలు రూపొందించిన రెండు దశల కాల్పుల విరమణ ప్రతిపాదనలను ఇరాన్‌కు, అమెరికాకు అందజేశాయి. హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవాలన్న ప్రతిపాదనతోపాటు 15అంశాలు ఇందులో ఉన్నాయి. మొదటి దశలో 45రోజులపాటు తాత్కాలిక కాల్పుల విరమణను ప్రతిపాదించారు.

**ఐఆర్‌జీసీ నిఘా విభాగాధిపతి హతం**

చర్చలంటూనే అమెరికా-ఇరాన్ పరస్పరం భీకర దాడులు చేసుకొంటున్నాయి. సోమవారం తెల్లవారుజామున ఇరాన్ రాజధానితోపాటు బహరెస్తాన్ జిల్లాలో అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దళాలు క్షిపణుల వర్షం కురిపించాయి. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీ నిఘా విభాగం అధిపతి మాజిద్ ఖదేమీ, రహస్య దళం అధిపతి అస్గర్ బకేరీ సహా 25 మంది మర ణించారు. టెహ్రాన్‌లోని షరీఫ్ సాంకేతిక విశ్వవిద్యాలయంపై కూడా దాడి జరిగింది. ఇరాన్‌కు అత్యంత కీలకమైన సౌత్‌పార్స్ సహజవాయు క్షేత్రంలోని పెట్రోకెమికల్ ప్లాంటుపైనా బాంబు దాడి జరిగినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ కూడా ఖతార్, యూఏఈ, ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగించింది.

**భగ్గుమన్న చమురు ధరలు**

చర్చలకు ఇరాన్ ఒప్పుకోవటానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన 48 గంటల గడువు సోమవారం ముగియటంతో చమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. జూన్ నెల కాంట్రాక్టుకు సంబంధించి ఇంటర్‌కాంటినెంటల్ ఎక్స్‌చేంజ్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర సోమవారం 110.58 డాలర్లకు చేరింది. మే నెల కాంట్రాక్టుకు సంబంధించి పశ్చిమ టెక్సాస్ ఇంటర్మీడియట్ ముడి చమురు ధర 111.90 డాలర్లకు పెరిగింది. ఆసియా దేశాల్లోని రిఫైనరీలకు సరఫరా చేసే తన లైట్ ముడి చమురు ధరను సౌదీ అరేబియా సోమవారం 19.50 డాలర్లు పెంచింది. దీంతో ఈ చమురు బ్యారెల్‌కు 109.12 డాలర్లకు చేరింది. ఇదిలా ఉండగా, ఇరాన్‌లో చిక్కుకుపోయిన తన ఎయిర్‌మెన్‌ను రక్షించేందుకు శనివారం రాత్రి అమెరికా చేపట్టిన అతిపెద్ద ఆపరేషన్‌పై ఇరాన్ అనుమానాలు వ్యక్తంచే సింది. తన సైనికుడిని రక్షించుకొనే ఆపరేషన్ ముసుగులో తమ వద్ద ఉన్న యురే నియంను కొట్టేయాలని అమెరికా కుట్ర చేసిందని ఇరాన్ ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి.

**మళ్లీ తెరపైకి నేవీ సీల్ టీం 6**

ఇరాన్‌లో అమెరికా వైమానిక దళ ఎయిర్‌మెన్‌ను రక్షించేందుకు ఆ దేశం చేపట్టిన ఆపరేషన్‌లో అత్యంత సుశిక్షితులైన నేవీ సీల్ టీం 6 సైనికులు కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. రహస్యంగా ఉండే ఈ దళం.. అత్యంత ప్రమాదకరమైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించటంలో పేరు పొందింది. 2011, మే 2న పాకిస్థాన్‌లోని అబొటాబాద్‌లో అల్ కాయిదా అధినేత ఒసామాబిన్ లాడెన్‌ను మట్టుబెట్టింది కూడా ఈ టీం సభ్యులే. సీల్ టీం 6 చేపట్టిన ఆపరేషన్లపై హాలీవుడ్‌లో సినిమాలు కూడా వచ్చాయి.

**ట్రంప్... ప్లీజ్ మాట్లాడవా...**

హోర్ముజ్ జలసంధి, యుద్ధ విరమణపై ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతుండటంపై ఇరాన్ సెటైర్లు వేసింది. పలు దేశాల్లోని ఇరాన్ రాయబార కార్యాలయాలు సోషల్‌మీడియా వేదికగా ట్రంప్‌ను ఎగతాలి చేశాయి. హోర్ముజ్ జలసంధిని తెరిపించాలని పలు దేశాలను ట్రంప్ అడుగుతున్నట్లు.. రూపొందించిన ఓ సందేశాన్ని దక్షిణాఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ పోస్ట్ చేసింది. అందులో 'హోర్ముజ్ జలసంధిని తెరవండి' అని ట్రంప్ అడగ్గా.. 'దానిని మూసివేశారా' అని భారత్, పాక్.. 'తెరిచే ఉంది.. ఇప్పుడు మేము అక్కడి నుంచే బయటకు వచ్చాం' అని చైనా సమాధానమిస్తున్నట్లు ఉంది. 'ట్రంప్.. ప్లీజ్ మాట్లాడవా..! బోర్ కొడుతోంది' అని జింబాంబ్వేలోని ఎంబసీ సెటైర్ వేసింది. 'హోర్ముజ్ జలసంధి తాళంచెవులు ఎక్కడో పోయాయి' అని మరో ట్వీట్ చేసింది.

# 2 రాష్ట్రాల్లో గాలి మార్పు

### తమిళనాట ఎన్‌డీఏ, కేరళలో యూడీఎఫ్ విజయం?.. అసోంలో బీజేపీ హ్యాట్రిక్ ఖాయం!

### బెంగాల్లో స్వల్ప ఆధిక్యంలో టీఎంసీ 'మ్యాట్రిజ్' సర్వే సంస్థ సర్వేలో వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:**
నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారే అవకాశం ఉందని మ్యాట్రిజ్ సర్వే సంస్థ తెలిపింది. తమిళనాడులో అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్‌డీఏ, కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు వెల్లడించింది. పశ్చిమ బెంగాల్లో పాలక టీఎంసీ, విపక్ష బీజేపీ మధ్య హోరాహోరీ నెలకొన్నా.. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీయే స్వల్పంగా ముందంజలో ఉందని.. అసోంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ వరుసగా మూడోసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సృష్టించబోతోందని అంచనా వేసింది. ఈ నాలుగు రాష్ట్రాలపై తన తాజా సర్వే అంచనాల ఫలితాలను మ్యాట్రిజ్ సోమవారం విడుదల చేసింది.

**బెంగాల్.. టీఎంసీకి అత్తెసరే!**

బెంగాల్లో టీఎంసీ, బీజేపీల మధ్య ఓట్ల తేడా రెండు శాతమేనని మ్యాట్రిజ్ సర్వే వెల్లడించింది. 294 స్థానాల అసెంబ్లీలో మేజిక్ మార్కు 148 కాగా.. టీఎంసీకి 140-160 సీట్లు.. బీజేపీకి 130-150 రావచ్చని మేట్రిజ్ అంచనా వేసింది. 2021 ఎన్నికల్లో టీఎంసీ 215 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 77 సీట్లలో గెలిచింది. అయితే, ఈ దఫా బీజేపీ టీఎంసీతో ఢీ అంటే ఢీ అంటోందని.. టీఎంసీకి 43 శాతం ఓట్లు, బీజేపీకి 41 శాతం ఓట్లు లభిస్తాయని సర్వే వెల్లడించింది. ఓట్ల తేడా తక్కువగా ఉన్నందున బీజేపీ సంచలన విజయం నమోదుచేసినా చేయవచ్చని తెలిపింది.

**తమిళనాట డీఎంకే కూటమికి కష్టకాలమే!**

తమిళనాడులో ఈసారి గాలి మార్పు ఖాయమని మ్యాట్రిజ్ అంచనా వేసింది. సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని పాలక డీఎంకే కూటమి ఏకపక్ష విజయం సాధిస్తుందన్న అంచనాలు తల్లకిందులయ్యాయని.. ఆ కూటమి గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోందని.. విపక్ష అన్నాడీఎంకే కూటమి (ఎన్‌డీఏ)తో హోరాహోరీ తథ్యమని.. ఎన్‌డీఏ వైపే మొగ్గు కనబడుతోందని తెలిపింది. ఎన్‌డీఏ 40 శాతం ఓట్లు సాధిస్తుందని.. డీఎంకే కూటమి 38 శాతంతో సరిపెట్టుకుంటుందని వెల్లడించింది. సినీహీరో విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ప్రభావం బాగానే ఉంటుందని.. ఆ పార్టీ 16 శాతం ఓట్లు సాధించే అవకాశం ఉందని అంచనా వేసింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి 158, అన్నాడీఎంకే కూటమి 67 చోట్ల విజయం సాధించాయి. 230 స్థానాల అసెంబ్లీలో మ్యాజిక్ మార్కు 116 కాగా.. ఈ సారి ఎన్‌డీఏ 107-120 స్థానాలు గెలుచుకుంటుందని.. డీఎంకే కూటమికి 102-115 స్థానాలు దక్కవచ్చని.. టీవీకేకి 5-12, ఇతరులు 1-6 సీట్లు గెలవొచ్చని పేర్కొంది. .

**కేరళలో యూడీఎఫ్**

కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పదేళ్ల తర్వాత కేరళలో అధికారంలోకి రానున్నట్లు మ్యాట్రిజ్ అంచనా వేసింది. ఈ కూటమి పాలక ఎల్‌డీఎఫ్ కంటే స్వల్ప ఆధిక్యంలో ఉందని తెలిపింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 140 స్థానాలకు గాను ఎల్‌డీఫ్ 99 చోట్ల గెలవగా.. యూడీఎఫ్ 41 స్థానాలకే పరిమితమైంది. కేరళలో అధికారం చేపట్టడానికి మ్యాజిక్ మార్కు 71. ఈసారి యూడీఎఫ్ కూటమికి 67-73సీట్లు రావచ్చని.. ఎల్‌డీఎఫ్ 62-68 సీట్లు కైవసం చేసుకునే అవకాశం ఉందని మ్యాట్రిజ్ సర్వే తెలిపింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకి 5-8 సీట్లు.. ఇతరులు 0-3సీట్లు సాధించే వీలుందని వెల్లడించింది. ఓట్ల పరంగా యూడీఎఫ్ 42 శాతం, ఎల్‌డీఎఫ్ 39 శాతం, ఎన్‌డీఏ 15 శాతం దక్కించుకోవచ్చని అంచనా వేసింది.

**అసోం.. మళ్లీ ఎన్‌డీఏదే**

సీఎం హిమంత సారథ్యంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అసోంలో హ్యాట్రిక్ సాధించే అవకాశాలున్నాయని మ్యాట్రిజ్ తెలిపింది. 126 స్థానాల అసెంబ్లీకి 2021లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డీఏ 75 చోట్ల విజయం సాధించగా.. కాంగ్రెస్ కూటమి 50 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. ఈసారి ఎన్‌డీఏకు 92-102 స్థానాలు వస్తాయని.. కాంగ్రెస్ కూటమి 22-32 సీట్లకే పరిమితమవుతుందని తెలిపింది. ఎన్‌డీఏ 46 శాతం ఓట్లు సాధిస్తుందని పేర్కొంది.

# కేంద్ర హోంశాఖ కార్యదర్శి మా ముందు హాజరవ్వాలి

### ఠాణాల్లో సీసీ కెమెరాలపై సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:**
దేశంలోని పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు విషయంలో తగిన సాయం అందించడానికి తమ ముందు హాజరుకావాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శిని సుప్రీం కోర్టు ఆదేశించింది. మంగళవారం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఉత్తర్వులు జారీ చేసింది. చాలా ఠాణాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదంటూ పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలను సుమోటోగా తీసుకున్న కోర్టు.. తాజాగా మరోసారి విచారణ చేపట్టింది. మానవ హక్కుల ఉల్లంఘనలు అరికట్టడానికి అన్ని ఠాణాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ 2018లోనే కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక భద్రతా సమస్యలను కారణంగా చూపి పలుచోట్ల చైనా సంస్థకు చెందిన సీసీ కెమెరాలను తొలగించారన్న ఇటీవలి మీడియా కథనంపై కేంద్రం తరఫు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే ఈ విషయంలో కేంద్రం ఎటువంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయలేదని అదనపు సొలిసిటర్ జనరల్ రాజా చెప్పారు.

# ప్రపంచీకరణ రథచక్రం వెనక్కేనా




మూడున్నర దశాబ్దాల చరిత్రను ఒక్కమాటలో చెప్పుకోవటం కష్టం. కానీ ఆ ఒక్కమాట చుట్టూనే ఎన్నో వివాదాలూ విమర్శలూ విరామం లేకుండా చెలరేగుతూనే ఉన్నాయి. అందరూ వింటున్న పదమే అది. తేలికగా అర్థమయినట్లు అనిపిస్తుంది. అందరి అనుభవంలోనూ ఉన్నట్లు కన్పిస్తుంది. కానీ హాస్యం వెనకాల లోతైన గాంభీర్యం దాక్కొన్నట్లుగా ఆ పదం సూచించే పరిణామం ఆషామాషీ అయినది కాదు. గ్లోబలైజేషన్‌గా మనందరమూ పిలిచే ఆ పదం 1990ల నుంచి విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చినా, అప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రపంచ పరిణామాలన్నీ దాని కేంద్రంగానే జరుగుతూనే ఉన్నా.. ఆ పదం విస్తృతార్థంలోకి వెళ్లగలిగితే వెనుకటి యుగాలు కనపడతాయి. 1990ల్లో బలం పుంజుకుని 2000ల నుంచి రాటుతేలిన గ్లోబలైజేషన్‌తో మనకు తెలిసేది ఒక యుగం చరిత్రే. ప్రపంచం చూసిన అనేక గ్లోబలైజేషన్లలో అది ఒకటి మాత్రమే. మన అనుభవంలోని గ్లోబలైజేషన్ ఎంతో ప్రగాఢమైంది. కాదనలేం. అన్ని సంస్కృతులనూ అది రోడ్డురోలర్‌లాగా సమం చేసేస్తోంది. అలవాట్లలో, ఆకాంక్షల్లో, కట్టూబొట్టులో, వేషభాషల్లో, విశ్వసించే విలువల్లో ఏకత దిశగా మనుషులను పరుగులు పెట్టిస్తోంది. సొంత సంస్కృతులను కోల్పోతున్న వారిలో ఒక పట్టాన అర్థంకాని అశాంతికీ, అభద్రతకూ కారణమూ అవుతోంది. ఒక మార్పునకు అనుగుణంగా మనుషులు కుదురుకునే లోపలే మరో మార్పును గ్లోబలైజేషన్ వారి నెత్తిమీదకు తీసుకువస్తోంది. ఇవ్వాళ్టి ఉద్యోగం రేపు ఉంటుందో ఊడుతుందో తెలియదు. ఈ ఏడాది టెక్నాలజీ వచ్చే ఏడు బతికి బట్టకట్టగలదా? లేదా? అన్నది ఎవ్వరూ చెప్పలేరు. వ్యక్తులూ, కంపెనీలతో పాటు దేశాలూ ఎగుడుదిగుడులకు గురవుతున్నాయి. అందుకే డీగ్లోబలైజేషన్ కావాలంటూ దాన్ని వ్యతిరేకించే ధోరణులూ పెరుగుతున్నాయి. దేశాల మధ్య వాణిజ్యానికి అడ్డుగోడలు కట్టాలనే వాదనలూ ఎక్కువవుతున్నాయి. మనుషుల రాకపోకలపై కట్టడులూ మొదలవుతున్నాయి. ఇప్పటి గ్లోబలైజేషన్ అర్థంకావాలంటే దీనికంటే ముందు మనుషులను ప్రభావితం చేసిన ఆరు గ్లోబలైజేషన్ల వ్యవహారాలను తెలుసుకోవాలి. మొత్తంగా సప్త ప్రపంచీకరణల మంచిచెడులను స్థూలంగా అర్థం చేసుకుంటేనే భవిష్యత్తు రూపురేఖలు బోధపడతాయి. వర్తమానంలో ఏ అడుగులు వేయాలో తెలుసుకోగలం. కొందరు గాఢంగా కోరుకుంటున్నట్లుగా ప్రపంచీకరణ రథచక్రాన్ని వెనక్కి మళ్లించటం సాధ్యమో, అసాధ్యమో తేలిపోతుంది. భౌగోళికంగా విడివిడిగా ఉన్న సమాజాల మధ్య వస్తువులూ, భావాలూ, సాంకేతిక పరిజ్ఞానాల మార్పిడులూ, మనుషుల రాకపోకలూ చరిత్ర పొడవునా ఏదో ఒకస్థాయిలో జరుగుతూనే ఉన్నాయి. అందుకే వస్తు, భావాల మార్పిడితో, మనుషుల రాకపోకలతో జన సమూహాల మధ్య సంబంధాలు బలంగా ఏర్పడటమే గ్లోబలైజేషన్ అని స్థూలంగా చెప్పుకోవచ్చు. అయితే అది అన్ని సందర్భాల్లోనూ ప్రశాంతంగా జరగలేదు. ఇచ్చిపుచ్చుకునే రీతిలో మొదలవ్వలేదు. యుద్ధాలు, ఆధిపత్యాలు, అణచివేతలు, కిరాతకాలతో గ్లోబలైజేషన్లు ముడిపడిపోయాయి. రక్తాలూ, కన్నీళ్లతోనే దాని చరిత్ర తడిసింది. సుదీర్ఘ దృష్టితో చూస్తే మానవ సమాజాలన్నీ కాలక్రమంలో ప్రగతిమెట్లు ఎక్కినట్లు కనపడతాయి. కానీ ప్రతి ప్రగతిమెట్టు కిందా కొందరు నలిగిపోయారు. విజేతలూ, పరాజితులూ లేకుండా గ్లోబలైజేషన్ లేదు. సప్తప్రపంచీకరణల్లో ఈ రెండు సమూహాలూ ఉన్నాయి. వేల సంవత్సరాల చరిత్రలో ప్రపంచీకరణలు అనదగిన పరిణామాలను విడివిడిగా వివరించే రచనలు బోలెడు ఉన్నాయి. వాటికి భిన్నంగా ప్రపంచీకరణను ఏడుయుగాలుగా (ద ఏజెస్ ఆఫ్ గ్లోబలైజేషన్) వర్గీకరించి బాగా ప్రాచుర్యంలోకి తీసుకువచ్చింది ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త జఫరీ డి.శాక్స్ అనే చెప్పుకోవాలి. ఏడు గ్లోబలైజేషన్లలో మొదటిది పాతరాతియుగం, రెండోది కొత్తరాతియుగం... మూడోది గుర్రాల యుగం. నాలుగోది సంప్రదాయ (క్లాసికల్) యుగం. అయిదోది సముద్రాన్వేషణ యుగం. ఆరోది పారిశ్రామిక యుగం. ఏడోది డిజిటల్ యుగం. పాతరాతియుగంలో మానవసమూహాలు ఆహార అన్వేషణ కోసం ఒకచోట నుంచి ఇంకోచోటికి వెళ్లటం చాలా సాధారణం. ఆ క్రమంలోనే కొత్త వాతావరణ పరిస్థితులనూ, కొత్త జంతుప్రపంచాన్నీ, కొత్త సూక్ష్మక్రిములనూ, కొత్త వైరస్‌ల లోకాన్నీ ఎదుర్కొన్నారు. వాటి ప్రభావానికీ గురయ్యారు. వారికి తారసపడ్డ నియాండర్తల్, డెనిసోవన్స్ లాంటి పురాతన మానవ జాతులు కొన్ని అంతరించిపోయాయి.

కొత్తవారితో యుద్ధాలూ, కొట్లాటలూ జరిగాయి. బతికిబట్టకట్టిన వారితో క్రమేపీ సాంస్కృతిక, శారీరక సంపర్కాలూ జరిగాయి. క్రీస్తుపూర్వం 70వేల సంవత్సరాల నుంచి 10,000 సంవత్సరాల వరకూ అంటే 60 వేల ఏళ్లు మనుషులు రాతి ఆయుధాలతో కొత్త ప్రాంతాలకు సంచరిస్తూనే ఉన్నారు. అప్పుడే ఒక విచిత్రం జరిగింది. మానవప్రమేయం లేకుండానే జరిగిన ఒక పరిణామం రెండో గ్లోబలైజేషన్‌కు కారణమైంది. క్రీస్తుపూర్వం 10,000 ఏళ్ల నాటికి మంచుయుగం ముగిసింది. వాతావరణం వేడెక్కింది. వ్యవసాయానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. జంతువులను మచ్చికచేసుకోవటం మొదలైంది. ఆహార అన్వేషణ పోయి ఆహార ఉత్పత్తి మొదలైంది. స్థిరనివాసం కోసం గ్రామాలు ఏర్పడ్డాయి. శ్రమవిభజన సర్వసామాన్యమైంది. దీన్నే కొత్తరాతి యుగంగా పిలిచారు. ఇది ఏడువేల ఏళ్లు (క్రీస్తుపూర్వం 10,000 నుంచి 3,000 వరకూ) కొనసాగింది. సుదూరప్రాంతాలతో వ్యాపారాలు కూడా మొదలయ్యాయి. గ్రామాల మధ్య వస్తుమార్పిడులూ సాధారణమయ్యాయి. వ్యవసాయ గ్రామాలు విస్తరిస్తున్న కొద్దీ ఆదిమతెగలతో యుద్ధాలూ మొదలయ్యాయి. మార్పును అంగీకరించకుండా పాతజీవితాన్ని అంటిపెట్టుకున్న తెగలు ఆ యుద్ధాల్లో అంతరించటమో, దూర ప్రాంతాలకు తరలివెళ్లటమో జరిగింది. కొత్త జీవితాన్ని అంగీకరించిన తెగలు వ్యవసాయాన్ని నేర్చుకుని గ్రామాల్లో కుదురుకున్నాయి. రాగి, కాంస్యం లాంటి లోహాల వాడకంతో సమాజం కొత్త మలుపు తిరిగిందని మనందరమూ భావిస్తాం. కానీ వాటి కంటే గుర్రాలను మచ్చికచేసుకోవటంతోనే ప్రపంచీకరణ మూడో యుగం మొదలైందని శాక్స్ కొత్త ప్రతిపాదన చేశారు. ఆ అశ్వయుగం క్రీస్తు పూర్వం 3000%-%1000 వరకూ అంటే రెండువేల ఏళ్లు కొనసాగింది. దీని అర్థం తదనంతర కాలంలో గుర్రాల పాత్ర తగ్గిందని కాదు. వేరే ఇతర పరిణామాలకు ప్రాధాన్యం లభించింది. అశ్వయుగంతో రథాలు వాడుకలోకి వచ్చాయి. గుర్రాలపై సవారీ మొదలైంది. సుదూర ప్రాంతాల మధ్య సమాచార సౌకర్యాలు మెరుగుపడ్డాయి. నేలను దున్నటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. ఇక గుర్రాల ప్రవేశంతో యుద్ధరీతులే మారిపోయాయి. తెగల పెద్దల పెద్దరికం స్థానంలో రాజులు వచ్చి రాజ్యాలు ఏర్పడటంలో గుర్రాలు కీలకపాత్రను పోషించాయి. మంచి గుర్రాలు అందుబాటులో ఉన్న రాజ్యాలు ఇతర ప్రాంతాల మీద ఆధిపత్యాన్ని సంపాదించాయి. గుర్రాలతోనే గ్రామాలపై ప్రభుత్వాలు అదుపుఆజ్ఞలను సాధించగలిగాయి. క్రీస్తుపూర్వం 1000 ఏళ్ల నుంచి క్రీస్తుశకం 1500 దాకా కొనసాగిన సంప్రదాయ యుగంలో రాజ్యాలూ సామ్రాజ్యాలూ విజృంభించాయి. ఇప్పుడు ప్రపంచంలో ప్రబలంగా ఉన్న మతాలన్నీ ఈ యుగంలో పుట్టి, బలపడి, విస్తరించినవే. తత్వశాస్త్రాలు, రాజకీయ సిద్ధాంతాలు అప్పుడే తలెత్తాయి. రాజరికాలు నిలదొక్కుకునేందుకు అవి ఎంతగానో తోడ్పడ్డాయి. రాజులు దైవాంశసంభూతులనే భావాలకు ప్రాచుర్యం అలాగే వచ్చింది. సామ్రాజ్యాలతో విడివిడి సమాజాల మధ్య సంబంధాలు బలపడి సంస్కృతులు విపరీతంగా ప్రభావితం అయ్యాయి. మధ్యప్రాచ్యంలో పుట్టిన క్రైస్తవం యూరప్ అంతటా విస్తరించటమూ అందులో భాగమే. ఇస్లాం ఆసియా, ఆఫ్రికాలకు శరవేగంగా పాకింది. బౌద్ధం భారత్‌ను దాటి తూర్పు, ఆగ్నేయాసియాలను విపరీతంగా ప్రభావితం చేసింది. సముద్రయాన యుగంలో (1500%-%1800) యూరప్ దేశాలు అమెరికా ఖండాన్ని కనుగొనటమే కాదు ఆసియా, ఆఫ్రికా దేశాలపై ఆధిపత్యాన్ని సాధించాయి. బానిసలుగా లక్షలాది ఆఫ్రికన్లను అమెరికాకు తరలించారు. ఖండాతర యుద్ధాలు మొదలయ్యాయి. యూరోపియన్లు అంటించిన జబ్బులతో, చేసిన యుద్ధాలతో అమెరికా ఖండంలో స్థానికజాతులన్నీ అంతర్ధానమైపోయాయి. బలవంతపు వ్యాపారలావాదేవీలు అన్నిచోట్లా మొదలయ్యాయి. చైనా, భారత్ లాంటి సుదీర్ఘ నాగరికత గల దేశాల ప్రాబల్యం క్షీణించింది. తుపాకీ, మరఫిరంగులు, శతఘ్నుల ధాటికి ఆసియా, ఆఫ్రికాలు కకావికలయ్యాయి. పారిశ్రామిక యుగంతో (1800%-%2000) ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. బొగ్గు వినియోగంతో మొదలైన పారిశ్రామిక విప్లవం ఆవిరియంత్రంతో వడివడిగా అడుగులు వేసి.. మోటారు వాహనాలు, కరెంటు, రైళ్లు, విమానాలు, టెలిఫోన్లు, అత్యాధునిక యుద్ధ ఆయుధాల వినియోగంతో ప్రపంచ చిత్రాన్నే మార్చివేసింది. రెండు వందల ఏళ్ల చరిత్రలో రెండు దేశాలకు (బ్రిటన్, అమెరికా) అది ప్రపంచ ఆధిపత్యాన్ని కట్టబెట్టింది. దానికి వ్యతిరేకంగా ఉద్యమాలు తలెత్తాయి. వలసపాలనలు అంతమయ్యాయి. ఆ రెండు వందల ఏళ్లలోనే ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగింది. దేశాల మధ్య అసమానతలు గతంలో ఎన్నడూ లేనంతగా తలెత్తాయి. పర్యావరణ విధ్వంసమూ పతాకస్థాయికి చేరింది. 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ ఉన్నది డిజటల్ యుగం. కంప్యూటర్లు, ఇంటర్‌నెట్, మొబైల్స్, కృత్రిమమేధతో దేశాల మధ్యా, దేశాల లోపలా సంబంధాలు, పరస్పర ఆధారితాలు పెరిగిపోయాయి. బొగ్గు స్థానంలో సౌర, పవన విద్యుత్తు ప్రాధాన్యం పెరుగుతోంది. ఏ దేశమూ మరో దేశంపై ఆధారపడకుండా మనగలిగే పరిస్థితి వచ్చేసింది. ఏకదేశ ఆధిపత్యానికీ కాలం చెల్లుతోంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల మీద గుత్తాధిపత్యం కొనసాగించే పరిస్థితి కనపడటం లేదు. అమెరికాను అన్నింటా సవాల్ చేస్తున్న చైనా పురోగతే దీనికి నిదర్శనం. ప్రపంచంపై ఆధిపత్యాన్ని చెలాయించిన అమెరికా, బ్రిటన్‌లకు ఉన్న అనుకూల పరిస్థితులు చైనాకు ఎన్నడూ లేవు. దోపిడీ చేయటానికి బ్రిటన్‌లాగా వలసరాజ్యాల్లేవు. అమెరికాకు లభించిన ఆఫ్రికా బానిసల శ్రమ చైనాకు లేదు. విలువైన వనరులున్న సువిశాల భూభాగాన్ని స్థానిక జాతుల నుంచి అమెరికాలాగా దక్కించుకునే అవకాశమూ రాలేదు. అయినా చైనా అమెరికాను అన్నింటా దాటిపోయే పరిస్థితే కనిపిస్తోంది. ఏడో ప్రపంచీకరణ యుగం అంతులేని సంపదను సృష్టిస్తోంది. అదే సమయంలో ఆదాయంలో తీవ్ర అసమానతలు, పర్యావరణ విధ్వంసం, అణ్వస్త్ర యుద్ధభూతం అనేవి తీవ్ర అస్థిరతకు కారణం అవుతున్నాయి. ప్రపంచాన్ని ప్రమాదం అంచున నిలబెడుతున్నాయి. వీటిని పరిష్కరించగలిగిన స్థాయిలో సామాజిక, వైజ్ఞానిక అవగాహనా సంపద మనకుంది. ధనిక వర్గాల మితిమీరిన స్వార్థం, లాభకాంక్షలు ఆ సంపదను ఉపేక్షిస్తే భవిష్యత్తు అగమ్యగోచరమే! ప్రపంచీకరణ రథాన్ని వెనక్కితిప్పలేం. కానీ నిర్లక్ష్యం వహించి, యథాతథస్థితిని కొనసాగిస్తే దాని రథచక్రాల కింద అందరమూ నలిగిపోయే ప్రమాదాన్నీ కొట్టేయలేం!

# పేరుమార్పుతో సరా

వలసపాలనాకాలపు వాసనలను వదిలించుకొనే పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. గవర్నర్ల అధికారిక నివాసం రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం నుంచి సూచన పేరిట ఆదేశాలు అందడంతో రాష్ట్రాలు ఆ పనిలో ఉన్నాయి. పేరులో ఏమున్నది, మార్చితే పోయేదేమున్నది అనుకోవచ్చును గానీ, అంతా పేరులోనే ఉందని అనుకోబట్టే కేంద్రం ఈ పథకాన్ని ప్రకటించినమాట నిజం. పేరు మార్చినంతనే ప్రయోజనం లేదు, పేరు కాదు, ముందు బుద్ధి మారాలి, మీ తీరుమారాలి అని తమిళనాడు పాలకుడు స్టాలిన్ వంటివారు గిల్లుతున్నారు కానీ, పేరు మార్పుతో తమకు మరింత మన్నన దక్కుతుందని, రాజకీయ పెన్నిధి సమకూరుతుందని బీజేపీ నమ్ముతోంది. కొత్త నామఫలకం తీర్చిదిద్దిన ఆ భవనంలో ఇకముందు కూడా ఉండేది, ఉండబోయేది ఆ గవర్నరే. మారింది నివాసం పేరే కానీ ఆ వ్యవస్థ కాదు. గవర్నర్ వ్యవస్థే బ్రిటిష్ వలసపాలనా కాలం అవశేషం. బ్రిటిష్‌కాలంలో గవర్నర్లంటే అధికారం, అహంకారం, అణచివేత, అమానుషత్వాల కలబోత. ఆ వ్యవస్థను మనం ఇంకా కొనసాగించుకుంటూ, మరోపక్క కేవలం పేరుమార్చడం ద్వారా అది ప్రజలపక్షమని సందేశం ఇవ్వదల్చుకున్నట్టు ఉంది. రాజ్ స్థానంలో లోక్ అనడం ద్వారా దీనిని జనభవనంగా జనులందరూ విశ్వసించాలని కేంద్రం ఆలోచన కావచ్చు. బాగానే ఉంది కానీ, జనంతో ప్రత్యక్ష సంబంధం లేని, వారు నేరుగా ఎన్నుకోని, ఇంకా చెప్పాలంటే ప్రజలకు పరిచయం కూడా లేని గవర్నర్ అధికారిక నివాసాన్ని ప్రజాభవనంగా నామకరణం చేయడంలో ఔచిత్యమేమిటని లోకుల అనుమానం. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా, తమకు నచ్చినవారిని, సైద్ధాంతికంగా తాము మెచ్చినవారిని ఈ పదవిలో నియమిస్తుంది. వారు మేధావులు కావచ్చు, సకలవిద్యాపారంగతులు కావచ్చును కానీ, ప్రధానంగా ప్రధాని ఎంపికలో తమ మాట వినే లక్షణం పనిచేస్తుంది. ఆయన సూచనమేరకు రాష్ట్రపతి వద్దు కాదు లేదు వంటి సంశయాలకు తావు ఇవ్వకుండా ఆ నియామకాలు జరుపుతారు. రాష్ట్రపతికి నచ్చినంతకాలం గవర్నర్లు పదవిలో ఉంటారు తప్ప, ప్రజలు మెచ్చినంతకాలం కాదు. తన నియామకంతో సంబంధంలేని ప్రజలకు సహజంగానే గవర్నర్ జవాబుదారీ కాదు. వారు తనకు ఓటువేయరు కనుక, నేరుగా బాధ్యత వహించాల్సిన బాధ కూడా లేదు. ఆయన జవాబు చెప్పుకోవాల్సింది రాష్ట్రపతికీ, కట్టుబడాల్సింది రాజ్యాంగానికే. ప్రజలు ఎన్నుకొనే పార్టీలు, అవి ఏర్పాటు చేసే ప్రభుత్వాలు, మంత్రివర్గాలు మాత్రం ప్రజలకు తలవంచాలి, శాసనసభకు జవాబు చెప్పుకోవాలి, ప్రజాభీష్టానికి తలొగ్గాలి. కేవలం సమన్వయకర్తగా, కేంద్రం దూతగా, నామమాత్రపు పాలకుడుగా ఉంటున్న గవర్నర్ ఇంటిని జనభవనం అనడం జనానికి సరైనదిగా కనిపించడం లేదు. విపక్షాల విమర్శలను అటుంచితే, కేంద్రం ప్రతిపాదించిన ఈ మార్పుకు పౌరసమాజం నుంచి, సామాన్యజనం నుంచి సానుకూల స్పందన రాకపోవడానికి కారణం గవర్నర్ వ్యవస్థ పనితీరు. అస్మదీయులే గవర్నర్లుగా నియమితులవుతారు కనుక డబుల్ ఇంజన్ సర్కార్లకు ఏ సమస్యా రాకపోవడం సహజం. కానీ, విపక్షపార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు మరొక ప్రత్యామ్నాయ పాలనావ్యవస్థగా తయారై, ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నాం. తమిళనాడు నుంచి పశ్చిమబెంగాల్ వరకూ గవర్నర్లు తామే ప్రతిపక్షంగా, ప్రతిపక్షనాయకుడిలాగా వ్యవహరిస్తూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను విమర్శించడం, ఘర్షణపడుతూండటం, బిల్లులను తొక్కిపెట్టి, ఎటూ తేల్చకుండా వదిలేసి పాలనను స్తంభింపచేయడం గమనిస్తున్నాం. 'రాజ్' అన్నది రాజరికాన్నో, బ్రిటిష్ రాజ్యాన్నో ప్రతిబింబిస్తున్నదని, గవర్నర్‌ను అలా చూడటం, ఆయన నివాసాన్ని రాజభవనం అనడం తగదని కేంద్రం అనుకుంటున్నందుకు సంతోషించాల్సిందే. అది పాలకుడి భవనం కాదు, ప్రజల భవనమనీ, ప్రజాసేవకుడి భవనమనీ కేంద్రం సందేశాన్ని ఇవ్వదల్చుకున్నందుకు మెచ్చాల్సిందే. తదనుగుణంగా ఈ అమృతభారతంలో గవర్నర్ వ్యవస్థను ప్రజానుకూల, ప్రజాకేంద్రిత వ్యవస్థగా సరిదిద్దాలి. గవర్నర్ అధికారాలు, విధులు, బాధ్యతల్లో మార్పులేవీ లేకుండా, వారి వ్యవహారశైలి అలాగే కొనసాగుతూంటే, కేవలం ఇంటిపేరుకు జనాన్ని తగిలించినమాత్రాన వారు పండుగ చేసుకోలేరు. 'లోక్‌భవన్' అన్నందుకు ఆ మార్పు కనబడాలి.

# హామీ ఇచ్చారు నెరవేరుస్తారా

గత సాధారణ ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజంపేట బహిరంగ సభలో హామీ ఇచ్చారు.

ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్య మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అత్యంత క్లిష్టమైన సూపర్ సిక్స్ హామీలనే స్వల్ప వ్యవధిలో నెరవేర్చిన వీరు, ఈ హామీని కూడా కచ్చితంగా నెరవేరుస్తారని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలలో గంపెడు ఆశలు రేకెత్తాయి. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తే వారికి మళ్లీ ఆశాభంగం కలిగేటట్లు కనిపిస్తోంది. చరిత్రాత్మకంగా, మౌలికవసతుల పరంగా, నైసర్గికంగా జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు కలిగిన రాజంపేట... గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. గతంలో జగన్మోహన్‌రెడ్డి రాజంపేటకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి హోదాలో ప్రకటించి, జీఓ కూడా విడుదల చేశారు. కానీ కొద్ది రోజులకే ఆ మెడికల్ కాలేజీని మదనపల్లికి తరలిం చారు. దానికి ప్రతిగా రాజం పేటను జిల్లా కేంద్రం చేస్తామని వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు కంటి తుడుపు మాటలు చెప్పారు. కానీ సుదూర ప్రాంతమైన రాయచోటిని జిల్లా కేంద్రం చేసింది వైసీపీ ప్రభుత్వం.

# ఆరోగ్యకరమైన హైదరాబాద్ లక్ష్యం

**నెక్‌లెస్ రోడ్‌లో ఘనంగా 'హెల్తీ వీక్' వాకథాన్!**

**99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**ఫిట్‌నెస్ మరియు ప్రజారోగ్యంపై అవగాహన కల్పించిన జీహెచ్ఎంసీ అధికారులు**






**హైదరాబాద్, ఏప్రిల్ 06**

నగర ప్రజల ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించే లక్ష్యంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెక్‌లెస్ రోడ్‌లో "హెల్తీ వీక్ – స్టే హెల్తీ వాకథాన్" అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ప్రభుత్వ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వాకథాన్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, రోజువారీ వ్యాయామం ద్వారానే అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్. చోంగ్తు, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డి. సంగీత సత్యనారాయణ తదితరులు ఈ నడకలో భాగస్వామ్యమయ్యారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు ప్రజలు కలిసి ఒకే లక్ష్యం కోసం నడవడం నగరాభివృద్ధిలో ఒక మంచి పరిణామమని అధికారులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఆరోగ్యకరమైన హైదరాబాద్ నిర్మాణంలో ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని వారు పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరులు, యువత మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ వాకథాన్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చురుకైన జీవనశైలి, నివారణ ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం చాటిచెప్పింది. పాల్గొన్న వారందరూ 'స్టే హెల్తీ – స్టే యాక్టివ్' అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. జీహెచ్ఎంసీ చేపట్టిన ఈ చొరవపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం రోడ్లు, డ్రైనేజీలే కాకుండా ప్రజల శారీరక ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించడం విశేషమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ నాయకత్వం మరియు ప్రజలు కలిసి ఒక ఉమ్మడి లక్ష్యం కోసం పనిచేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఈ వాకథాన్ నిరూపించింది. రాబోయే రోజుల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరిన్ని ప్రజారోగ్య కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. నగరంలోని పార్కులు మరియు బహిరంగ ప్రదేశాల్లో కూడా ఫిట్‌నెస్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంతో నెక్‌లెస్ రోడ్ పరిసర ప్రాంతాలన్నీ పండగ వాతావరణాన్ని తలపించాయి. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని చాటుతూ ఈ వాకథాన్ విజయవంతంగా ముగిసింది.

# ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

**సెబూ నగరంలో ప్రకంపనలు!**

**రిక్టర్ స్కేలుపై 5.4 తీవ్రతతో నమోదైన భూకంపం**

**బోగో సిటీ కేంద్రంగా సంభవించినట్లు ఫివోల్క్స్ నివేదిక**

**ప్రాణభయంతో బయటకు పరుగులు తీసిన విద్యార్థులు, నగరవాసులు**

**మనీలా/సెబూ, ఏప్రిల్ 06**

: ఫిలిప్పీన్స్‌లోని సెబూ నగరంలో సోమవారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 5.4గా నమోదైనట్లు ఫిలిప్పీన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వోల్కనాలజీ అండ్ సీస్మాలజీ (ఫివోల్క్స్) అధికారికంగా వెల్లడించింది. భూకంప కేంద్రం సెబూ ప్రావిన్స్‌లోని బోగో సిటీలో ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. భూ అంతర్భాగంలో కదలికల వల్ల ఉపరితలంపై బలమైన ప్రకంపనలు రావడంతో భవనాలు ఊగిపోయాయి, దీంతో జనం రోడ్లపైకి పరుగులు తీశారు. భూకంపం సంభవించిన సమయంలో యూనివర్సిటీ ఆఫ్ ది ఫిలిప్పీన్స్ సెబూలో తరగతులు జరుగుతున్నాయి. ఒక్కసారిగా భవనాలు కంపించడంతో విద్యార్థులు, అధ్యాపకులు ప్రాణభయంతో తరగతి గదుల నుండి బయటకు పరుగులు తీశారు. యూనివర్సిటీ ఆవరణలోని ఖాళీ ప్రదేశాల్లో అంతా గుమిగూడారు. భూకంపం వచ్చిన కొన్ని నిమిషాల పాటు విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. భవనాలు దెబ్బతినే అవకాశం ఉందన్న హెచ్చరికలతో అధికారులు తక్షణమే అప్రమత్తమై విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తరగతి గదులు, హాస్టల్ భవనాలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ భూకంపం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఫిలిప్పీన్స్ అధికారులు ప్రాథమికంగా ప్రకటించారు. అయితే, పాత భవనాలకు స్వల్పంగా పగుళ్లు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోగో సిటీ మరియు పరిసర ప్రాంతాల్లో ఆస్తి




నష్టంపై అధికారులు ఆరా తీస్తున్నారు. భూకంపం తర్వాత వచ్చే ఆఫ్టర్ షాక్స్ (తదుపరి ప్రకంపనలు) పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫివోల్క్స్ హెచ్చరించింది. తీర ప్రాంతాల్లో సునామీ ముప్పు లేనప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తీర ప్రాంత రక్షణ దళాలు కోరాయి. ఫిలిప్పీన్స్ దేశం పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఉండటం వల్ల ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేటి భూకంపం వల్ల సెబూ నగరంలో విద్యుత్ సరఫరా మరియు కమ్యూనికేషన్ వ్యవస్థలకు స్వల్ప అంతరాయం కలిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయక చర్యలను చేపట్టింది. విపత్తు నిర్వహణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి భవనాల పటిష్టతను తనిఖీ చేస్తున్నాయి. ఎమర్జెన్సీ సేవల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. బాధితులకు అవసరమైన సాయం అందించేందుకు స్థానిక యంత్రాంగం సిద్ధంగా ఉంది. భూకంపం ధాటికి సెబూలోని వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్‌ను కూడా తాత్కాలికంగా మూసివేశారు. భద్రతా తనిఖీలు పూర్తయిన తర్వాతే పునఃప్రారంభిస్తామని యాజమాన్యాలు తెలిపాయి. సోషల్ మీడియాలో భూకంపానికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి, ఇందులో భవనాలు ఊగడం మరియు జనం భయంతో అరుస్తూ పరుగులు తీయడం కనిపిస్తోంది. ప్రభుత్వం శాంతిభద్రతల పరిస్థితిని పర్యవేక్షిస్తూ, పుకార్లను నమ్మవద్దని ప్రజలను కోరింది. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు సెబూ నగర మేయర్ వెల్లడించారు.

# మైలాపూర్ అభ్యర్థిగా తమిళసై నామినేషన్

**కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హాజరు!**

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ మైలాపూర్‌లో సందడి**

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమిళసై ప్రయాణం సాగుతుందన్న గోయల్**

**రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ నాయకత్వం అవసరమని పిలుపు**



**చెన్నై, ఏప్రిల్ 06**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతున్న వేళ, చెన్నైలోని మైలాపూర్ నియోజకవర్గంలో రాజకీయ సందడి నెలకొంది. ఈ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా డాక్టర్ తమిళసై సౌందరరాజన్ సోమవారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్వయంగా పాల్గొని ఆమెకు తన మద్దతును ప్రకటించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు మరియు మద్దతుదారుల మధ్య తమిళసై తన అభ్యర్థిత్వ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. మైలాపూర్ గడ్డపై కమలం వికసిస్తుందని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. తమిళసై నామినేషన్ సందర్భంగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ఆమె రాజకీయ ప్రయాణం ప్రజల పట్ల అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆమెకు ఉన్న అనుబంధం మరియు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పట్ల ఆమెకు ఉన్న స్పష్టమైన విజన్ అమోఘమని ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చడంలో తమిళసై ఎప్పుడూ ముందుంటారని ఆయన పేర్కొన్నారు. మైలాపూర్ ప్రజలు ఈసారి మార్పును కోరుకుంటున్నారని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తమిళనాడు రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రజలకు చేరవేయడంలో మరియు మౌలిక సదుపాయాల కల్పనలో తమ కూటమి ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ముఖ్యంగా చెన్నై వంటి మహానగరాల్లో ట్రాఫిక్, తాగునీరు మరియు కాలుష్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తాము ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. తమిళనాడు ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని మరియు స్పందించే నాయకత్వాన్ని ఎంచుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం డాక్టర్ తమిళసై సౌందరరాజన్ విలేకరులతో మాట్లాడారు. మైలాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఇక్కడి సంస్కృతి మరియు సంప్రదాయాలను కాపాడుతూనే ఆధునిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని విద్యా సంస్థలు, ఆలయాల పరిసరాల అభివృద్ధి మరియు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. మహిళల భద్రత మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యాలని ఆమె వివరించారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలుస్తున్న కేంద్ర నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మరియు కూటమి పార్టీల ముఖ్య నేతలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. తమిళసై నామినేషన్ ర్యాలీతో మైలాపూర్ వీధులన్నీ కాషాయమయమయ్యాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థిస్తామని పార్టీ ప్రతినిధులు తెలిపారు. 2026 ఎన్నికల్లో తమిళనాడులో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయం సాధిస్తుందని వారు జోస్యం చెప్పారు. తమిళసై రాకతో మైలాపూర్ నియోజకవర్గంలో పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

# అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**డీజీపీ బి. శివధర్ రెడ్డి - గురుకుల ప్రవేశ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు ఘన సన్మానం**

**సైబరాబాద్ సీపీ కార్యాలయంలో పికిల్‌బాల్ కోర్టు ప్రారంభం - రోడ్డు భద్రతపై అవగాహన: హెల్మెట్ స్ట్రాప్ తప్పనిసరి అని సూచన**







**హైదరాబాద్/గచ్చిబౌలి, ఏప్రిల్ 06**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు అత్యంత ప్రశంసనీయమని రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి కొనియాడారు. సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను డీజీపీ మరియు సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. గత 16 ఏళ్లుగా నిరుపేద చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చుతున్న ఫౌండేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సైబరాబాద్ హెడ్ క్వార్టర్స్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'పికిల్‌బాల్' కోర్టును డీజీపీ శివధర్ రెడ్డి ప్రారంభించారు. పోలీసు సిబ్బంది మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆధునిక కాలంలో ప్రాచుర్యం పొందుతున్న పికిల్‌బాల్ క్రీడను సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమని సీపీ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు కొద్దిసేపు రాకెట్ పట్టి క్రీడను ఆస్వాదించారు. ఇది సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే వేదికపై నుండి రోడ్డు భద్రతపై డీజీపీ కీలక సందేశాన్ని ఇచ్చారు. నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడమే కాకుండా, దానికి ఉండే 'స్ట్రాప్' ను తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ తల నుండి విడిపోకుండా ఉండాలంటే స్ట్రాప్ లాక్ చేయడం అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ చిన్న జాగ్రత్త ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని ఆయన గుర్తు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. అక్షయ విద్యా ఫౌండేషన్ వంటి సంస్థలకు పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ, డీసీపీలు మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు బహుమతులను అందజేశారు. డీజీపీ రాకతో కమిషనరేట్ కార్యాలయంలో కోలాహలం నెలకొంది. సామాజిక బాధ్యత, క్రీడా ప్రోత్సాహం మరియు భద్రతా అవగాహన వంటి మూడు కీలక అంశాలతో సాగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అక్షయ విద్యా ఫౌండేషన్ ప్రతినిధులు తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు పోలీసు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మంది పేద విద్యార్థులకు అండగా ఉంటామని వారు ప్రతిజ్ఞ చేశారు.



## పూజా స్థానంలో మమితా?

ప్రేమలు, డ్యూడ్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ సోయగం మమితా బైజు. ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ చిద్విలాసంగా కనిపించే ఈ సుందరికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉంది. సూర్య నటిస్తున్న తెలుగు సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా నటిస్తున్నదీ అందాల భామ. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ సొగసరి మరో భారీ ఆఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. శర్వానంద్-శ్రీనువైట్ల కాంబోలో తెరకెక్కనున్న 'జార్జ్‌క్రిష్' అనే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో మమితాబైజు కథానాయికగా ఖరారైందని సమాచారం. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలకు చోటుండగా.. ఇప్పటికే ఓ నాయికగా రుక్మిణి వసంత్‌ను ఖరారు చేశారు. రెండో కథానాయిక ఎంపిక కోసం పూజాహెగ్డేతో పాటు పలువురు హీరోయిన్ల పేర్లను పరిశీలించిన చిత్రబృందం చివరకు మమితాబైజుని ఖరారు చేశారని తెలిసింది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

## మర్డర్ మిస్టరీ 'ఎమ్4ఎమ్'

జోశర్మ, సాంబీత్ ఆచార్య ప్రధాన పాత్రల్లో నటించిన సస్పెన్స్ థ్రిల్లర్



'ఎమ్4ఎమ్' (మోటివ్ ఫర్ మర్డర్). స్వీయ నిర్మాణ దర్శకత్వంలో మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడటం గర్వంగా ఉందని, ఆద్యంతం ఉత్కంఠను పంచే కథ, కథనాలతో ఈ చిత్రాన్ని రూపొందించామని, మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల తెలిపారు. ఈ చిత్రానికి నిర్మాణ సంస్థ: మోహన్ మీడియా క్రియేషన్స్, నిర్మాణం, దర్శకత్వం: మోహన్ వడ్లపట్ల.

## తమిళంలో 'కోర్ట్' రీమేక్



ప్రియదర్శి ప్రధాన పాత్రలో హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన కోర్ట్ రూమ్ డ్రామా 'కోర్ట్' తెలుగులో మంచి ఆదరణ సొంతం చేసుకుంది. హీరో నాని నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 50కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. రామ్ జగదీశ్ దర్శకత్వ ప్రతిభకు ప్రశంసలు దక్కాయి. తాజాగా ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేస్తున్నారు. తమిళ రీమేక్ హక్కులను సీనియర్ హీరో ప్రశాంత్ పొందారు. తమిళ వెర్షన్‌కు ఆయన దర్శకత్వం వహించడంతో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తమిళ వెర్షన్‌కు 'రంజన్' అనే పేరుని ఖరారు చేశారు. సీనియర్ నటి దేవయాని కూతురు ఇనియా ఈ సినిమా ద్వారా కథానాయికగా పరిచయం కాబోతున్నది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతాన్నందిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది.

## మా అంగీకారం తీసుకోవాల్సిందే!

ఎప్పుడూ ఏదో ఒక వ్యవహారంతో వార్తల్లో ఉండే తారాల్లో జాన్వీకపూర్ ఒకరు. నిజానికి సినిమాల కంటే సోషల్ మీడియా ద్వారానే ఎక్కువ వార్తల్లో నిలుస్తుంటుంది జాన్వీకపూర్. రీసెంట్‌గా ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ల ప్రవర్తనపై ఈ అందాలభామ ఇరిటేట్ అయ్యింది. తను ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నదో కూడా చూడకుండా, ఎక్కడబడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఫొటోలు తీసి, వాటిని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై జాన్వీకపూర్ బాహాటంగానే భగ్గుమంది. 'అందంగా ఫొటోలు తీయడం ఓ కళ. అలాగే ఫొటోలకు ఫోజులివ్వడం కూడా కళే. అయితే దీనికి వేళాపాళా అవసరం. మేం సిద్ధంగా లేనప్పుడు, ఎలా పడితే అలా ఫొటోలు తీసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల.. నెటిజన్ల నుంచి విమర్శలు మేం ఎదుర్కోవలసి వస్తున్నది. 'హాట్‌గా లేదు.. అందంగా లేదు..' అంటూ వాళ్లు కామెంట్లు పెడుతుంటే, ఒక నటిగా నాకెంత బాధగా ఉంటుందో ఆలోచించారా?. జిమ్‌కెళ్లినా, ఎయిర్‌పోర్ట్‌కెళ్లినా, ఏ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైనా ఈ పాపరాజీలు(ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్లు) మాత్రం మమ్మల్ని వదలడం లేదు. దయచేసి వారందరికీ నేను మనవి చేసేదొక్కటే. మా ఫొటోలు తీయండి. కానీ మా అంగీకారంతో తీయండి. మేం సిద్ధంగా లేనప్పుడు ఫొటోలు తీసి, మా అందానికి చెడ్డ పేరు తేవొద్దు.. ప్లీజ్' అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103